# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 9, మే 2023 | 16 పేజీలు





## నిర్మాణ పనులకు ఇసుక కొరత ఉండొద్దు

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



16లో...

### సింగరేణిని ప్రైవేటీకరిస్తే రామగుండం
# అగ్నిగుండం అవుతుంది

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థను ప్రైవేటీకరిస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేంద్రాన్ని హెచ్చరించారు. రామగుండం నియోజక వర్గంలో మంత్రి కెటిఆర్ సోమవారం పర్యటించారు. నగర పాలక సంస్థ పరిధిలో ||2.65కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన నిర్వహించిన రామగుండం నవ నిర్మాణ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.



గోదావరిఖని సభలో కేంద్రానికి కేటీఆర్ వార్నింగ్

9ఏళ్ల పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచాం

రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రితోనే తెలంగాణ అభివృద్ధి సాధించింది

రామగుండం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు కేటాయిస్తాం

విప్లవకారుల రక్తాన్ని రుచి చూసిన కాంగ్రెస్‌కు మరో అవకాశం ఇస్తారా

విజయవంతం అయిన రామగుండం నవ నిర్మాణ సభ

2 లో..



### తెలంగాణ ఆచరించిస్తుంటే..
## దేశం అనుసరిస్తుంది

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ పోలీసింగ్ విధానం
- రాష్ట్ర ఐటి పురపాలక శాఖల మంత్రి కేటీఆర్
- ఘనంగా రామగుండం కమీషనరేట్ ప్రారంభోత్సవం

2లో...










# సింగరేణిని ప్రైవేటీకరిస్తే రామగుండం అగ్నిగుండం అవుతుంది





మొదటి పేజి తురువాయి..

తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంలా ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారును కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు. ఈ పరంపరలోనే తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ పరిధిలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను బహిరంగంగా నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం వేయాలని కేంద్ర సర్కారు ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ పరం చేస్తే సింగరేణి కార్మికులు చూస్తూ ఊరుకోరని రామగుండం అగ్ని గుండంగా మారుతుందని కేంద్రాన్ని హెచ్చరించారు. సింగరేణి కార్మికులు పోరాటాలకు, ఉద్యమాలకు మారుపేరని, నల్ల సూరీలు అనేక ఉద్యమాలు నిర్వహించి, సుదీర్ఘ పోరాటాలు చేసి దేశ బొగ్గు ఉత్పాదక సంస్థలలో ఎక్కడా లేని హక్కులను సాధించుకున్న చరిత్ర సింగరేణి కార్మికులకు ఉందని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికులు ఉద్యమానికి మారుపేరని, ఆనాడు 65వేల మంది కార్మికులు సుదీర్ఘ కాలం సమ్మె చేసి, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి, తెలంగాణ సాధించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ పార్టీని స్థాపించి రాష్ట్రానే సాధించిన నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. దేశంలోనే 29 రాష్ట్రాల్లో తెలంగాణ అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిందని, అనేక సంక్షేమ పథకాలతో ముందడుగు వేసిందని ఆయన అన్నారు. 2014కు ముందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూములు బీడు వారిన నేలలని, నెర్రలు వారిన నేలనని, రక్తంతో తడిచిన నేలలని ఆయన అన్నారు. 2014 తరువాత కెసిఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేసి, దేశంలోనే ఆదర్శముఖ్యమంత్రిగా నిలిచారని తెలిపారు. ఈ రోజు 45లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ రైతులకు భీమా, 24గంటల ఉచిత కరెంట్, రైతు బంధు వంటి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. అలాగే 200 రూపాయల నుంచి 2వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్, పేద ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి, విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన కొట్టి పారేశారు. హైదరాబాద్‌కు ఇవాళ ప్రియాంక గాంధీ వచ్చి కుటుంబ పాలన జరుగుతుందని విమర్శించడం గొంగట్లో కూర్చొన్ని ఈకలు ఏరినట్లుందని ఉదహరించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యినందు వల్లనే దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు అధికారాన్ని కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మున్సిపల్ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరిన మేరకు వంద కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని కెటిఆర్ ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండాను మళ్లీ ఎగురవేసి రా ష్ట్ర అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం యువ నాయకుడు మంత్రి కెటిఆర్ హయాంలో ఐటి పరిశ్రమల స్థాపనలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ దేశాల్లోని ప్రముఖ ఐటి పరిశ్రమలు తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు పోటీ పడుతున్నాయని ఆయన తెలిపారు. ఇదంతా కెటి రామారావు సామర్థ్యంతోనే జరిగిందని మంత్రి అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మంచి ప్రగతి సాధిస్తుందని, సింగరేణి పరిశ్రమలో కూడా కార్మికులకు అనేక సౌకర్యాలు కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, శాసన మండలి చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, దివాకర్ రావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యతోపాటు పలువురు బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కార్పొరేటర్లు తదితరులున్నారు. మొత్తం మీద సభ విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసింది.

## తెలంగాణ ఆచరించిస్తుంటే... దేశం అనుసరిస్తుంది

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** తెలంగాణ ఆచరించిన కార్యక్రమాలను దేశం అనుసరిస్తుందని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కెటిఆర్ అన్నారు. గోదావరిఖనిలో రూ.38.5కోట్ల రూపాయలతో జి ప్లస్ 2 పద్ధతిలో చేపట్టిన రామగుండం కమీషనరేట్ నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రి కెటిఆర్, హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం సిపి రెమా రాజేశ్వరీని సిపి ఛాంబర్‌లో కుర్చీలో కూర్చొపెట్టి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమీషనరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కెటిఆర్, రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర అటవీ, దేవాదాయ, న్యాయ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రజాభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణలో పాలన సాగుతోందని అన్నారు. ప్రజలంతా శాంతియుతమైన జీవితం గడిపేందుకు దేశ సరిహద్దులో కాపలా సైనికుడితో సమానంగా అంతర్గత భద్రత కోసం మన పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తూ పకడ్బందీగా శాంతి భద్రతలను నిర్వహిస్తున్నందుకు మంత్రి కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులు కుమిలిపోతూ ఆవేదనతో పని చేసే వారని, ఉద్యమం కోసం పోలీస్ కానిస్టేబుల్ కృష్ణయ్య తన ప్రాణాలను బలిదానం చేసుకున్న ఘటన దానికి నిదర్శనమని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం సాధించిన తరువాత పోలీసు అమరవీరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నామని, ఉద్యోగం అందించడంతోపాటు కృష్ణయ్య కుమార్తె ప్రియాంకను డాక్టర్ చదివించామని, ఆమె కరీంనగర్ బస్తీ దవాఖానాలో డాక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ సరిహద్దులను కాపాడేది సైనికులైతే అంతర్గత భద్రతను రక్షించేది పోలీసులేనని, మనుషులు శాశ్వతం కాదు... వ్యవస్థే శాశ్వతం కాదని అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ పోలీసింగ్ విధానం నిలుస్తోందని అన్నారు. పాల్గొన్న రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత అత్యంత ప్రాధాన్యత శాంతి భద్రతల నిర్వహణ కోసం సిఎం కెసిఆర్ కల్పించారని, గతంలో కేవలం రెండు పోలీస్ కమీషనరేట్లు ఉండేవని, ప్రస్తుతం అదనంగా ఏడు పోలీస్ కమీషనేర్లు ఏర్పాటు చేసుకున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో కమాండ్ కంట్రోల్ రూంను నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. అనంతరం డిజిపి అంజనీ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం సిపి రెమారాజేశ్వరీ తమ సందేహాలు ఇచ్చారు. అనంతరం పోలీసు ప్రతినిధులు మంత్రుల బృందానికి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# రైస్ మిల్లర్ల దోపిడి అరికట్టాలని ఎమ్మెల్యేకు వినతి

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త:** జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసి మిల్లర్ల దోపిడి అరికట్టాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా ప్యాక్స్ చైర్మన్ ఫోరం సభ్యులు.సహకార సంఘాలలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తప్ప,తాలు లేకుండా ప్యాడి క్లీనింగ్ యంత్రాలతో క్లీన్ చేసి సంబంధిత వ్యవసాయ అధికారితో పరిశీలించిన తర్వాత రైస్‌మిల్లులకు పంపడం జరుగుతుందని ఇట్టి ధాన్యాన్ని రైస్‌మిల్లుల వారు తప్పా,తాలు,నల్ల గింజలు తదితర కారణాలతో ధాన్యాన్ని తిరస్కరణ చేస్తున్నారని ఇలాంటి కారణాల వల్ల రైతుకలు ప్యాక్స్‌లపైన ఉన్న నమ్మకాన్ని కోల్పోతున్నామని ధాన్యం కొనుగోలులో ప్రారంభ దశలోనే ఇలా ఉంటే చివరిలో ఇంకా కష్టం తప్పదని ఇట్టి సమస్యలకు పరిష్కారాన్ని చూపాలని కోరుతూ వినతిపత్రం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు రాజసుమన్‌రావు,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, రాజలింగం, నరసింహారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



### ఘనంగా గౌడసంక్షేమ సంఘం

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సర్వాయిపాపన్న మోకుగౌడ సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు అరవింద్‌గౌడ్, జిల్లా మహిళా కన్వీనర్ బత్తిని వినోద్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు,మానకొండూర్ మండల అధ్యక్షుడు శశివర్ధన్‌గౌడ్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్‌గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీకాంత్‌గౌడ్, మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఏగోలపు సంతోష్‌గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి రావుల తిరుపతిగౌడ్, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా గోదావరిఖనిలో నాయకుల అరెస్ట్‌ల పర్వం

### - జిల్లా దాటి పోలీస్ స్టేషన్‌లకు తరలింపు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సోమవారం రామగుండంలో మంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకుల అరెస్ట్‌ల పర్వం కొనసాగింది. ఉదయాన్నే పోలీసులు అయా ఏరియాల్లో వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులను అరెస్ట్ చేసి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, నాయకులు జక్కుల నరహరి, బుంగ మహేష్, కాంగ్రెస్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష , టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, కార్మిక సంఘాల నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, సింగరేణి కోల్‌మైన్ స కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ కేంద్ర ఉపాధ్యక్షులు బండారి శ్యాంసుందర్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, యువ కార్మిక నాయకుడు అంబటి నరేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు తోకల రమేష్, సిపిఐఎంఎల్ నాయకులు ఈదునూరి నరేష్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసి ఎన్టీపీసీ ఏరియాల నాయకులు నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, చిలుక శంకర్, బి.చందర్‌తోపాటు యువజన విద్యార్థి సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్, కాంగ్రెస్ యూత్ నాయకులు ఎంచర్ల మహేష్, బిజెవైఎం నాయకులు గడ్డం శివ, డివైఎఫ్ఐ నాయకులు మెంట ఉదయ్ రాజ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు రేణికుంట్ల ప్రీతం, ఎఐవైఎఫ్ నాయకులు సూర్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు దుర్గ, ఎఐవైఎఫ్ నాయకులు ఆసాల నవీన్‌లను అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. కాగా వారిని అక్రమంగా అరెస్ట్ చేశారని నాయకులు ఖండించారు.



# హెల్త్‌కార్డు ఉన్నవారు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**-- ఏఎల్‌ఓ డి. చందన**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికులకు అందరికి హెల్త్ కార్డు వినియోగదారులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హుజురాబాద్ లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ఏఎల్ఓ డి. చందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ భవ నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి కేశవపట్నం గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, సిఎస్‌సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కార్మికులందరికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హుజురాబాద్ ఏఎల్ఓ డి. చందన, డాక్టర్ షాహిద్ పాషా హజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ కేర్ నుండి భవన నిర్మాణ కార్మికులందరూ తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ



అవకాశం ఈనెల 8,9 తేదిలలో భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని హెల్త్ కేర్ సెంటర్ ద్వారా 52 టెస్టులు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి తాడవేణి రవి, కార్మికులు తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ఆదివారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. శోభ యాత్ర శ్రీ రామలింగేశ్వరస్వామి (శివాలయం) దేవస్థానం నుండి వందలాది హనుమాన్ స్వాములతో ప్రారంభమై మడేలేశ్వరయ్య ఆలయం, శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయం, బద్ది పోచమ్మ గుడి, అభయాంజనేయ ఆలయం, బస్టాండ్, హనుమాన్ ఆలయం, భూ లక్ష్మి మా లక్ష్మి మీదుగా వందలాది మంది మహిళలు, భక్తులు కోలాటాలతో అంగరంగ వైభవంగా అర్ధరాత్రి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచముఖ హనుమాన్ దేవస్థానం అధ్యక్షుడు పొనగంటి మల్లయ్య, స్థానిక కౌన్సిలర్ లు దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, భోగం వెంకటేష్, రామలింగేశ్వర ఆలయ అధ్యక్షులు సదాశివుడు, శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయ నిర్వహణ కార్యదర్శి ఆకుల



రాజేందర్, కైలాసకోటి సమ్మయ్య, జక్కే రవీందర్, దొడ్డే శ్రీకాంత్, రత్నాకర్, పోచయ్య, గురుస్వాములు మాగంటి భాస్కర్, ఆకుల మహేందర్, బోళ్ళ సాయి, ముదాం తిరుపతి, కైలాసకోటి గణేష్, వందలాది మంది పాల్గొని ఆటపాటలతో అలరించారు.

## గుండెపోటుతో ప్రభాకర్ మృతి చెందడం బాధాకరం...

- ప్రభాకర్ మృతిపట్ల ప్రముఖుల సంతాపం
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని వెల్లడి
- ప్రభాకర్ కుటుంబానికి పలువురు ఆర్థికసాయం



*తంగళపల్లి, ప్రభాతవార్త :*



కారోబార్ మల్లమారి ప్రభాకర్ గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండలంలోని జిల్లెల్లలో ఆదివారం గుండెపోటుతో మృతిచెందిన కారోబార్ మల్లమారి ప్రభాకర్ భౌతికకాయానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌లు నివాళులు అర్పించారు. చిన్నవయస్సులో గుండెపోటుతో మృతిచెందడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ప్రభాకర్ కారోబార్‌గా అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఆయన చేసిన సేవల పట్ల పలువురు గుర్తుచేసుకుని కంటి తడిపెట్టారు. ప్రభాకర్ అంత్యక్రియల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రభాకర్ కుటుంబానికి జిల్లెల్ల గ్రామపంచాయతీ తరపున 20 వేలు, ఎంపీటీసీ వెంకట్రావు 10 వేలు, బొల్లి రామ్మోహన్ 10 వవేలు, ఎంపీపీ పడగల మానస 5 వేలు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ 5 వేలు, నేరెళ్ల ఫ్యాక్స్ మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి 5 వేలు, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్ 3 వేలు, జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి 2 వేలతో పాటు చాలామంది ప్రజాప్రతినిధులు నేతలు పెద్ద ఎత్తున సాయం అందించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎంపిపి సంఘీభావం

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండల పరిషత్ ఆవరణ వద్ద జూనియర్ అవుట్ సోర్సింగ్, పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు న్యాయపరమైన డిమాండ్లతో చేపట్టిన శాంతియుత సమ్మె జరుపుతున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## మంత్రి గంగుల కమలాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా అభివృద్ధి ప్రదాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పుట్టిన రోజు సందర్భంగా వారిని హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ మారేపల్లి బిక్షపతి, బిసిఐటి శరత్ కుమార్, సంతోష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా మాజీ ఎంపి పొన్నం జన్మదిన వేడుకలు


*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రంలో సోమవారం కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన పొన్నం ప్రత్యేకతను ఏర్పరచుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపిల ఫోరం కన్వీనర్ గా, మార్క్ఫెడ్ చైర్మన్ గా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనేక పదవులు అనుభవించిన పొన్నం ప్రభాకర్ రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కొమురయ్య, జయపాల రెడ్డి, ఫైడి కుమార్, ఉపేందర్ రెడ్డి, రాజయ్య, లక్ష్మణ్, సుకాషి చంద్రయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి పావు కేజీ వెండి విరాళం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారికి సోమవారం రావికంటి లక్ష్మి రాజయ్య దంపతుల 60వ పెళ్ళి రోజు సందర్భంగా లక్ష్మి చెన్నకేశవ స్వామికి తొడుగుల నిమిత్తం పావు కేజీ వెండిని వారి కుమారులు రావికంటి శ్రీలత - నీలకంఠం, నీరజా - వెంకటేశ్వర్లు ఆలయ కమిటి అధ్యక్ష, కార్యనిర్వణ కార్యదర్శి ఆకుల మహేందర్, ఆకుల రాజేందర్‌లకు వెండి విరాళంగా అందించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ముదాం తిరుపతి, ఆకుల శ్రీనివాస్, మాధవి, శ్రీలత, సులోచన, పద్మ, లక్ష్మి, గణేష్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులకు, పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ హజరై మాట్లాడుతూ.... తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి ఢిల్లీలో తనదైన శైలిలో పోరాటం చేసి ఈనాడు తెలంగాణ స్ఫూర్తిగా ఆదర్శనంగా నిలిచారని అన్నారు. రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులలో ఉండాలని మనసారా ఆ భగవంతున్ని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, కనుమల్ల రామకృష్ణ, బుర్ర కుమార్, ఇమ్రాన్, మానుపాటి సూర్య, చిట్యాల శంకర్, సుంకరి రమేష్, సలీం, శ్రీనివాస్, మహేష్, మడిపల్లి అశోక్, హరీష్ రెడ్డి, అశోక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రకు హిందూ బంధువులు వేలాదిగా తరలి రావాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ టైగర్ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా వామ పక్ష, ఇతర పార్టీలు హిందూత్వాన్ని విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీలాంటి చిత్రాలతోనైనా హిందువులు మేల్కొనాలని పేర్కొన్నారు. ఈ నెల 14న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ హిందూ ఏక్తా ర్యాలీకి(హనుమాన్ శోభాయాత్ర)కు జిల్లా కేంద్రం నుండి వేలాది హిందూ బంధువులు హిందూ ఏక్తాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురువు వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రెడ్డబోయిన గోపి, రేగుల మల్లికార్జున్, వేములవాడ ఎంపీపీ బండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి సంధవేణి రాజు యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు కోల ఆంజనేయులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు కాశీ చరణ్, దళితమోర్చా మండల అధ్యక్షులు సిరిసిల్ల వంశీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## కల్వకుంట్ల సంజయ్ ఆత్మీయ పలకరింపు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని 7వ వార్డులోని అర్బన్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ కాలనీలో తిరుగుతూ ఆత్మీయంగా పలుకరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలైన పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పాటూ పలు పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడుతాయని సూచించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్లు, మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో పలువురు కాలనీ వాసులు సమస్యలను సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా అందజేయాలి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



భారత దేశంలో ఉన్న పౌరులందరికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేశారు. ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భారత దేశంలో ఉన్న ప్రతి పౌరునికి (ఇంటికి) భారత రాజ్యాంగం గ్రంథం ఉచితంగా పంపిణీ చేయాలని, నాటికి 90 శాతం మంది ప్రజలకు భారత రాజ్యాంగం పట్ల అవగాహన లోపం కారణంగా ప్రజలు అధోగతి పాలవుతున్నారని అన్నారు. సమస్త హక్కులు భారత రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నాం అలాంటి భారత రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నాం అలాంటి భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరునికి అందించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాల పైన ఉందన్నారు. ధర్మ సమాజ్ పార్టీ జమ్మికుంట మండల నాయకులు జమ్మికుంట తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. భారత రాజ్యాంగ గ్రంథాన్ని పంపిణీ చేయని యెడల ధర్నా కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచారం కమిటీ సభ్యులు రవి తేజ మహారాజ్, సందీప్ మహారాజ్, మహేష్ మహరాజ్, రవి కుమార్ మహరాజ్, సతీష్ మహారాజ్, సాగర్ మహరాజ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

*కథలాపూర్, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పొన్నం ప్రభాకర్ ఎంపీ ఉన్న సమయంలో కరీంనగర్ పార్లమెంట్‌ను ఎంతోగానో అభివృద్ధి చేశారన్నారు. 4కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష స్వంత రాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అల్లకొండ లింగాగౌడ్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, వెలిచాల సత్యనారాయణ, గండ్ల మోహన్‌రెడ్డి, ఎంపీ మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ బెల్ట్‌లు సాధించిన 11మంది విద్యార్థులు

*కోరుట్ల, ప్రభాతవార్త*



ఈ నెల 7ఆదివారం కరంనగర్‌లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినార్ వసంతకుమార్ నేతృత్వంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్, కటా, కుమ్మితే, వెపెన్ బుంకాయ్, సెల్ఫ్ డిఫెన్స్ నిర్వహించారు. వీటిలో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ 11మంది అల్లె హర్షిని, అబుజార్, కిశోర్, అజయ్, చందన, ప్రభంజన్, సుదన్, అభిరామ్, హేమంత్, రాహుల్, జయదీప్‌లు అత్యంత ప్రతిభ చూపి వివిద సబ్జెక్టులను నేర్చుకొని బ్లాక్ బెల్ట్‌ను సాధించారు. గత 5సంవత్సరాల నుండి కరాటేను నేర్చుకుంటూ విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించారు. విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించే దిశగా కోచ్ అల్లె రమేష్ తీర్చిదిద్దినందుకు వసంత్‌కుమార్ అభినందించారు.

## యాదవుల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి రాజయ్య యాదవ్

### - జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్



*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

రాజయ్య యాదవ్ యాదవుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు అనారోగ్యంతో మృతిచెందిన నునుగొప్పుల రాజయ్య యాదవ్ చిత్రపటానికి వేములవాడలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ రాజయ్య యాదవ్ అకస్మాత్తుగా మరణించడం కలిచివేసిందన్నారు. యాదవ కులానికి రాజయ్య సార్ లేని లోటు తీరనిది అన్నారు. రాజయ్య సార్ అడుగు జాడల్లో నడిచి కుల సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఆయన వెంట యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జగ్గాని మల్లేశం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## బతుకు పోరాటంలో ఓడిన భవన నిర్మాణ కార్మికుడు...

### - సెంట్రింగ్ పనిచేస్తూ బిల్డింగ్‌పై నుండి పడి మృతి

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*





తంగళ్లపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన ములిగే రాజు అనే భవన నిర్మాణ కార్మికుడు సోమవారం సిరిసిల్ల పట్టణంలోని పెద్దురులో రెండో ఫ్లోర్‌లో భవన నిర్మాణ పనుల్లో భాగంగా సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తూ కిందపడి చనిపోయాడు. వివరాల్లోకి వెళ్తే రాజు భవన నిర్మాణ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బిల్డింగ్‌పై నుండి పడి రాజు చనిపోవడంతో కుటుంబ పెద్దను కోల్పోయి రాజు భభార్య, పిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మృతునికి భార్య, కొడుకు మనోజ్(7), కూతురు దీప్తి(6)లు ఉన్నారు. రాజు పిల్లలు చిన్నవాళ్ళు కావడంతో తండ్రికోసం ఆ పిల్లలు ఏడుస్తున్న తీరు అక్కడున్న వారిని కలిచివేసింది. నిరుపేద రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు రెండు మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మల్యాల, ప్రభాత వార్త:*

తిరుమలాపూర్ 33 కెవి విద్యుత్ లైన్‌లో స్పెషల్ మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున మల్యాల, కొడిమ్యాల మండలాల పరిధిలో పలు గ్రామాలకు ఈనెల 9న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మల్యాల విద్యుత్ సహాయ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల మండలం మద్దుట్ల, రాంపూర్, తిరుమలాపూర్, కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ సౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని అన్నారు.

# జగిత్యాల వార్త

# వెంకటేశ్వర ఆలయ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

## పాల ఉత్పత్తి దారుల కేంద్ర భవనం ప్రారంభోత్సవం

### 21 మంది లబిద్దదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### మండలంలో రోజంతా బిజీ బిజీగా గడిపిన ఎమ్మెల్యే

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలో సోమవారం రోజున హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ బిజీ బిజీగా రోజంతా గడిపారు. ఇందులో భాగంగా సుందరగిరి గ్రామంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ చైర్మన్, పాలక వర్గం పరస్పరం సహకరించుకోవాలని కోరారు. అనంతరం చిగురుమామిడి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ పాల ఉత్పత్తి దారుల సంస్థ భవనాన్ని కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావుతో కలిసి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రారంభించారు. తరువాత స్థానిక రైతు వేదిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దిన దినం విస్తరిస్తున్న పాడిద్వారా పాల ఉత్పత్తి దారులకు ఆర్థిక భరోసాను అందిస్తున్న కరీంనగర్ డైరీ సంస్థను అభినందించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు నిరంతరం అందిస్తూ వస్తుందని, భవిష్యత్‌లో కూడా తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, చిగురుమామిడి పాల ఉత్పత్తిదారుల సంఘ చైర్మన్ పన్యాల శ్రీధర్‌రెడ్డి, ఆలయ నూతన చైర్మన్ గందె సంపత్ కుమార్, సర్పంచ్‌లు శ్రీమూర్తి రమేష్, బెజ్జంకి లక్ష్మన్, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, డైరీ సూపర్‌వైజర్లు నాగయ్య, అనప్పాల మల్లయ్య, పాలకేంద్రం సిబ్బంది చకిలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## తాగునీటి సౌకర్యం కల్పించండి

### ప్రజావాణిలో గణేష్‌నగర్ రెసిడెంట్స్ సభ్యుల వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు గణేష్‌నగర్‌లో తాగునీటి సదుపాయం కల్పించాలని ఆ రెసిడెంట్స్ సభ్యులు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. సోమవారం గణేష్‌నగర్‌లో రెసిడెంట్స్ సంక్షేమ మండలి అధ్యక్ష,కార్యదర్శులు నాగిరెడ్డి మధుసూదన్,పోచంపల్లి కొమురయ్య సారథ్యంలో సభ్యులు ప్రజావాణికి వెళ్లి తమ కాలనీలో వివిధ రుగ్మతలకు గురవుతున్నామని అన్నారు. సత్వరమే స్పందించి మిషన్ భగీరథ పథకం కింద కాలనీలోని ప్రతి ఇంటికి తాగునీరు సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని గణేష్‌నగర్ రెసిడెంట్స్ సంక్షేమ మండలి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ అసోసియేషన్ కోశాధికారి నాగన్న మహేశ్వర్‌రెడ్డి, కమటాల రవీంధర్,మోటూరి శ్రీనివాస్,పాము సత్యం, సంతోష్‌రెడ్డి, రాజేంధర్, రామకృష్ణ, బీమయ్య,అంజిత్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డికి పిఆర్టీయుటిఎస్‌ల వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రాతినిధ్యం చేస్తున్న పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరెల్లి కమలాకర్‌రావు, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్‌రావు,చిట్నేని విజయ్‌కుమార్,సంగ శ్రీధర్,దేవేంధర్, మహేష్,సతీష్‌రావు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలు భరించలేక బావిలో పడి వృద్ధురాలు మృతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన కొలకాని వీరవ్వ(68) వృద్ధురాలు బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. వీరవ్వ గత కొద్ది సంవత్సరాల నుండి ఆరోగ్యం బాగాలేకపోవడం వల్ల బాధపడుతుంది. ఆమెకు వివిధ ఆసుపత్రులలో చూపించినా వ్యాధి నయం కానందున జీవితంపైన విరక్తి చెంది సోమవారం తెల్లవారు జామున ఆమె భర్తకు కనబడకపోయే సరికి ఆమె గురించి చుట్టుప్రక్కల వెతుకుతుండగా అదే గ్రామనికి చెందిన నల్లా లక్ష్మారెడ్డి యొక్క వ్యవసాయ బావిలో పడి నీటిపైకి తేలి ఉన్నట్లుగా భర్త కొలగాని మల్లయ్య తెలిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపల్లి ఎస్సై దత్రాద్రి తెలిపారు.

## బిజెపి గల్ఫ్ మేనిఫేస్టోపై చర్చ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో బిజెపి గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్రపన్నీరు సోమవారం హైదరా బాద్‌లో భేటీ అయ్యారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై త్వరలో పార్టీ అంతర్గత సమావేశంలో చర్చించాలని వారు నిర్ణయించారు. బండి సంజయ్‌ను కలిసిన వారిలో బిజెపి జగిత్యాల జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,ఓమాన్ బిజెపి కార్యదర్శి అంజి గంగాధర్ తదితరులు ఉన్నారు.

## విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తాం

### విధుల్లో చేరేందుకు ఈనెల 9వ తేది డెడ్‌లైన్

### సందీప్ సుల్తానియా నోటీసులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 నుంచి నిరవధిక సమ్మె దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జెపిఎస్ సమ్మెపై సోమవారం ప్రభుత్వ తాజాగా రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా స్పందించారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని స్పష్టం చేస్తూ నోటీసులు జారీ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జెపిఎస్) 9వ తారీఖును సాయంత్రం 5 గంటల వరకు జెపిఎస్‌లు విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని నోటీసులో స్పష్టం చేశారు.

## గంగారంలో ఘనంగా హనుమాన్ స్వాముల శోభాయాత్ర

*కాల్వ శ్రీరాంపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని గంగారం గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర గరుడా ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి గ్రామ వీధుల గుండా శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయం వరకు కొనసాగింది. శోభయాత్రకు స్త్రీలు మంగళహరతులతో స్వాగతం పలుకుతూ ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొడుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామి తన ఇంటికి వచ్చినట్లు భావించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ లు కాల్వ వేమారెడ్డి, ఈర్ల ఓదెలు, హనుమాన్ మాల గురుస్వాములు దామ మల్లేష్, భీమరి నర్సయ్య, శ్రీనివాస్, రమేష్, కళ్యాణ్, ఏగోలపు సదయ్య గౌడ్, స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జెపిఎస్‌ల సమ్మె


*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు 11వ రోజు కూడా వారిని రెగ్యులరైస్ చేయాలని సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం టిపియుఎస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు వొద్నల్ల రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు రాజేంధర్,మండల అధ్యక్షులు రఘునందన్,ప్రధాన కార్యదర్శి రాజనీకాంత్ పాల్గొని మద్దతు తెలిపారు. హబ్సి పూర్ సర్పంచ్ లంచ్,అలాగే పొలాస గజెంగి భారతి నందయ్య రూ.10వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్పీ రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పి రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ 56వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గోపరపల్లి ఐకెపి సెంటర్‌లో హమాలీ కార్మికులకు, రైతులకు ఐకెపి సిబ్బందికి పండ్లు, చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ సాధించడంలో అహర్నిశలు కృషి చేసి తన ప్రాణాన్ని పణంగా పెట్టి గొప్ప నేత, పార్లమెంట్ సాక్షిగా పేప్పర్ స్ప్రే దాడి చేసిన భయపడక తెలంగాణ సాధించడంలో ముందున్నారు. కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి తీర్మానం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాటూరి నర్సయ్య, బొమ్మకంటి రవి, జంగ కుమార్, జంగా రాము, బండి రవి, రవీందర్ గౌడ్, యనమల శంకర్, కంది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో గ్రామ కమిటీల ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో గ్రామశాఖతో పాటు వివిధ రకాల అనుబంధ శాఖలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి గ్రామ శాఖలు, అనుబంధ శాఖలు కీలకమని అన్నారు. రాబోయే ఎన్నికల వరకు ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఒక ఎమ్మెల్యే అభ్యర్థి అనుకుని గ్రామాల్లో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో వివిధ రంగాల్లో కుల సంఘాల ముఖ్యులు వారి వివరాలతో పాటు వారి సూచనలు, సలహాలు పార్టీ బలోపేతానికి తీసుకోవాలని విప్ వివరించారు. పార్టీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇతర పార్టీలలో ఉన్న నాయకులను ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజల పరిస్థితి వివరించి వారికి కనువిప్పు కలిగించేలా చేయాలని అన్నారు. త్వరలో మండల కమిటీల నియామకం చేపడతామని అన్నారు. తాను ప్రతి నాయకుడిని, కార్యకర్తకు అందుబాటులో ఉండి సిఎం అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడానికి నిర్విరాంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులు పింగిళి రమేష్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు వీరారెడ్డి, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా సేవకుడు, రాష్ట్ర మంత్రి గంగుల సేవలు మరువలేనివి

-- పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజా సేవకు అంకితం కావాలని బిఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి మాదాడి రమేష్ రెడ్డి కోరారు. సోమవారం మంత్రి గంగుల కమలాకర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన మంత్రిని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఇరవై సంవత్సరాలుగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న మంత్రి గంగుల కమలాకర్ ను ప్రజలు మూడు సార్లు శాసన సభ్యునిగా అసెంబ్లీకి పంపిన ఘనత కరీంనగర్ ప్రజలకే దక్కుతుందని వారు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని రమేష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి గంగుల కరీంనగర్ కు చేసిన అభివృద్ధే విజయ అవకాశాలను సాధించి పెడతాయని రమేష్ రెడ్డి కొనియాడారు.

## నుస్తులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా గుజ్జుల రవీందర్ రెడ్డి ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల రవీందర్ రెడ్డి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన నియమకానికి సహకరించిన మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కి మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఇనుకొండ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



రామగుండంలో మంత్రి కెటిఆర్ పర్యటనలో భాగంగా మెట్‌పల్లి బిజెపి, బిజెవైఎం నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇలా బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రామగుండంలో కెటిఆర్ పర్యటన జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామకమని తెలిపారు. అరెస్ ట అయిన వారిలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్,బిజెవైఎం నాయకులు సుంకెట విజయ్, కొయ్యల లక్ష్మణ్, లోలపు అనిల్, బొడ్ల గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కోరుకున్న కోరికలు తీర్చే స్వామిగా పేరుగాంచిన కొండస్వామి జాతర మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులోని ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కొండస్వామి ఆలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో బాగంగా ఆదివారం రాత్రి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేయగా డిఎస్పి రవీంధర్‌రెడ్డి, ఎస్సై శ్యామ్‌రాజ్‌లను అలయాభివృద్ధి కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీమన్ నారాయణ దీక్షపరులు, ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి ఎంపిడిఒ జగదీష్ తెలిపారు. సోమవారం మండలంలోని సిరిపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఇంచారి జ ఎంపిడిఒ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 18సం.లు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని తగిన మందులు, అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఏనుగు రాంరెడ్డి, వార్డు సభ్యులు కొత్తూర్ కిషోర్, వైద్యులు డా.రాహుల్ శర్మ, క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు,పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతిగా రూ.4వేలు రేవంత్‌రెడ్డి హామీవ్వడం హర్షణీయం

-కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి హామీవ్వడం హర్షణీయమని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సరూర్‌నగర్ సంఘర్షణ సభలో ఉద్యోగ ఖాళీల కోసం ప్రతి ఏడాది జూన్ 2న నోటిఫికేషన్ ఇస్తామని, సెప్టెంబర్ 17న నియమక పత్రాలు అందజేస్తామని తెలపడం నిరుద్యోగులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపినట్లేనని తెలిపారు. నిరుద్యోగ యువతకు రూ.4వేలు నిరుద్యోగ భృతిగా కాంగ్రెస్ ఖచ్చితంగా అందజేస్తుందన్నారు.

## యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో కాంగ్రెస్ చేపట్టిన యువ సంఘర్షణ యూత్ డిక్లరేషన్ సభకు మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా,మహిళా కా ంగ్రెస్ అధ్యక్షురాలు సోగ్రాభి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏఆర్ అక్బర్, నాయకులు వాసిక్ అస్గర్‌లు ప్రత్యేక వాహనంలో సోమవారం తరలివెళ్ళారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రరాజధానిలోజరిగే కాంగ్రెస్ పార్టీ యువ సంఘర్షణ సభకుఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారాని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారాని వివరించనున్నారాని, వారికి అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, కాంగ్రెస్ ఆధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి తీరుతామనిరాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఆధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## మల్యాలలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద గల సోనియా గాంధీ గుడి వద్ద పొన్నం బర్త్ డే కేక్‌ను కత్తిరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ చారి, నాయకులు ఎడిపల్లి రాజిరెడ్డి, రామాంజనేయులు, ఇమామ్, మురళి, జలంధర్, తిరుపతి రెడ్డి, మారుతి, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# యువత మొబైల్ వీడి మైదానంలో ఉండాలి

**-జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగింపు**
**-టోర్నమెంట్ విజేత కోనరావుపేట జట్టు**
**-రూ.20 వేల నగదును అందజేసిన డాక్టర్ వికాస్‌బాబు**

కోనరావుపేట,ప్రభాతవార్త



యువత నిత్యం మొబైల్ పట్టుకోని చెడు దారులు పట్టకుండా మైదానంలోకి క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ప్రతిమ వైద్య,విజ్ఞాన సంస్థల డాక్టర్ చెన్నమనేని వికాస్ బాబు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం లేదన్నారు. విద్యతో పాటు క్రీడల పట్ల యువత శ్రద్ధ కనబరిస్తే, దేహదారుఢ్యం పెంపొందించుకోవడంతో పాటు మానసికోల్లాసం సాధించవచ్చన్నారు. క్రీడలు, క్రీడాకారులకు ప్రోత్సహించాలని, అప్పుడే గ్రామాల్లో స్నేహ సంబంధాలు పెరుగుతాయని అన్నారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 42 జట్లు పాల్గొనగా, ప్రథమ బహుమతి పొందిన కోనరావుపేట జట్టుకు రూ.20 వేల నగదును ప్రతిమ ఫౌండేషన్ నుంచి చెన్నమనేని వికాస్‌బాబు దంపతులు అందజేశారు. ద్వితీయ బహుమతి నాగారం జట్టుకు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, స్థానికులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి అండగా...

**-ఆర్థిక సాయం చేసిన వికాస్‌బాబు దంపతులు**
**-హర్షం వ్యక్తం చేసిన స్థానికులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

చిన్నతనంలో తండ్రి కోల్పోయి, తల్లి అంగన్‌వాడీలో ఆయాగా పని చేస్తూ ఎలాంటి కష్టం దరిరాకుండా చూసుకుంది. కానీ పెండ్లి ఈడూ వచ్చిన కూతురును అత్తగారింటికి పంపించేందుకు చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో దాతల వైపు ఆశగా చూస్తుంది. ఈ నెల 13న కూతురుకు పెండ్లి నిశ్చయమైంది. కానీ పెండ్లి చేసే స్థోమత లేకపోవడంతో ఓ తల్లి విలపిస్తుంది. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన బత్తుల మరియా స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా పని చేసుకుంటూ కూతుర లక్ష్మిని పోషించుకుంది. పెండ్లి ఈడూ వచ్చిన లక్ష్మిని ఓ అయ్యా చేతిలో పెట్టేందుకు ముందుకు వచ్చింది. కానీ తన సంపాదన కేవలం కుటుంబ పోషణకే సరిపోయింది.ఈ నెల 13న పెండ్లి కావడంతో చేతిలో పైసలు లేకపోవడంతో కన్నీరు పెట్టుకుంది. యువకులు కొంత వరకు చందాలు పోగు చేశారు. ఈవిషయం కాస్త ప్రతిమ ఫౌండేషన్ నిర్వహకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్‌బాబు-దీప దంపతులకు తెలియడంతో తమ వంతు సాయంగా రూ.10 వేల 116లు నగదును పెండ్లి కూతురు లక్ష్మికి అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు చెన్నమనేని వికాస్‌బాబు దంపతులను



అభినందించారు. కాగా మరింతా మంది దాతలు ముందుకు వచ్చి లక్ష్మి పెండ్లికి సాయం చేయాలని సురేందర్‌రావు, దుంపేట నాగరాజు, మ్యాకల ప్రదీప్‌లు కోరుతున్నారు. కోరుతున్నారు.

# ప్రజలు రాని "ప్రజావాణి"

**-దరఖాస్తులు రావు, అధికారులు గైర్హాజర్**
**-ప్రజల్లో అవగహన కల్పించని అధికారులు**
**-నామమాత్రంగా జరుగుతున్న కార్యక్రమం**
**-అధికారుల పై సన్నగిల్లుతున్న నమ్మకం**

కోనరావుపేట, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో మరింతా పారదర్శకతతో పాటు మరింతా చేరువ అయ్యేందుకు నిర్వహించే ప్రజావాణికి స్పందన కరువు అయింది. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి ప్రజలు కరువయ్యారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఎన్నడో మరిచిపోయారు. మండల ప్రజలకు కార్యక్రమం పట్ల అవగహన కల్పించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు అన్ని శాఖలు



హాజరు కావాల్సి ఉండగా, తుతూమంత్రంగా కొంతమంది పాల్గొని పోతున్నారు. కానీ జబాబుదారిగా ఉండే అధికారులు మాత్రం రావడం లేదు. సోమవారం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు కూడా రాలేదు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శనకు వెళ్లగా, ఎంపీడీవో రామకృష్ణ హాజరు కాలేదు. కేవలం ఐకేపీ ఏపీఎం దేవరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, విద్యాశాఖ నుంచి సీఆర్పీ, ఒకరు జూనియర్ అసిస్టెంట్ మాత్రమే హాజరయ్యారు. మిగితా శాఖల అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎందుకంటే అధికారులు ఈ కార్యక్రమానికి రావడం లేదనీ, వినతలు అందజేసిన సమస్యలు పరిష్కారం కావనే ప్రజల్లో నమ్మకం పెరిగిపోయింది. దీంతో ప్రజావాణికి అటు ప్రజలు రావడం లేదు, ఇటు అధికారులు రావడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోని, ప్రజల్లో మరింతా అవగహన కల్పించి, కార్యక్రమం సక్రమంగా నిర్వహించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అయ్యోరుపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుబంధు,24 గంటల విద్యుత్, రైతు భీమా, నీళ్ల సంమృద్ధిగా ఉన్నప్పటికీ అతివృష్టి అనావృష్టి వడగండ్ల వానతో రైతులు ఇబ్బంది పడ్డప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇచ్చారని రైతులు అధైర్యపడవద్దని అన్నారు. త్వరలో ఎకరాకు 10 వేలు పంట నష్టపరిహారం అందబోతుందని, రైతులు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఉల్లెందుల అంజయ్య, వడిజె మల్లయ్య,



రుద్రవరం కోఆపరేటీవ్ సొసైటీ సీఈవో సుమన్, మల్లయ్య, తిరుపతి, రమేష్, రాజు, శేఖర్, నాగరాజు, నర్సయ్య, రాజయ్య,తిరుపతి, కిరణ్, పోచయ్య, శ్రీను, రఘుపతి, అశోక్, దేవయ్య, హమాలీలు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్ జె.శ్రీనివాసరావు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని సోమవారం హైకోర్టు జస్టిస్ జె.శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్ శ్రీనివాస్‌రాఆవుకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జస్టిస్ దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ ఏఈవో ప్రతాప నవీన్ జస్టిస్ దంపతులకు శేషవస్త్రం అందించి లడ్డూప్రసాదం అందజేశారు.






## కళలకు, కళాకారులకు ప్రొత్సహం అందించాలి

**-జిల్లా కళాకారుల బృందానికి వాయిధ్యాల అందజేత**
**-డాక్టర్ చెన్నమనేని వికాస్ బాబు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కళలకు, కళాకారులకు ప్రొత్సహన్ని అందించినప్పుడే పూర్వ వైభవం వస్తుందని ప్రతిమ ఫౌండేషన్ నిర్వహకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్‌బాబ్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో జిల్లా కళాకారుల బృందానికి వాయిధ్యాల సమాగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం కళాకారులకు పెట్టిన పేరుందన్నారు. అందుకే ఈ ప్రాంతాన్ని డాక్టర్ సి.నారాయణరెడ్డి, మిద్దెరాములు ద్వారా ప్రపంచ వ్యాప్తికి చేరేలా చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల ముఖ్య పాత్ర పోషించడం విశేషమన్నారు. అలాంటి కళలు, కళాకారులను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైనా ఉందన్నారు. అందుకే కళాకారులను ప్రొత్సహించడం కోసం తమ ఫౌండేషన్ ద్వారా వాయిద్యాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సినిమా షూటింగ్‌లకు అనువుగా మారడం సంతోషంగా ఉందనీ, ఇక్కడ షూటింగ్‌లు జరుపుకున్న చిత్రాలు సైతం విజయం సాధించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం కళాకారులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, జిల్లా కళాకరులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్టీసీ సిబ్బంది మరోసారి తమ నిజాయితీని చాటుకున్నారు. సోమవారం భూపాలపల్లి నుండి గోదావరిఖని వస్తున్న మంథని డిపోకు చెందిన టిఎస్ 22 టివి 1552 నంబరు గల బస్సులో చిల్లపల్లి నుండి గోదావరిఖనికి ప్రయాణిస్తున్న పోట్లపోచయ్య అనే ప్రయాణికుడు తను కూర్చున్న సీట్లలో రూ.5వేల నగదుతో పాటు ఎటిఎం,ఆధార్‌కార్డు, పాన్‌కార్డుతో పాటు విలువైన పత్రాలు మరిచిపోయాడు. కాగా వీటిని కండక్టర్ చంద్రమౌళి డ్రైవర్ సతీష్ గుర్తించి వెంటనే స్పందించిన వారు ఆధార్‌కార్డు ఆదారంతో వస్తువులు పోగోట్టుకున్న ప్రయాణికునికి సమాచారం అందించి వస్తువులను, నగదును వారికి అందించారు. కాగా డ్రైవర్ సతీష్‌ను, కండక్టర్ చంద్రమౌళిని మంథని డిఎం శ్రీనివాస్ అభినందించారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామార్శించిన చల్లా

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన కాయిత లలితమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా సోమవారం దశదినకర్మ సందర ్భంగా బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి వారి కుటుంబసభ్యులను పరామార్శించారు. ఈ సందర్భంగా లలితమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆమె కుమారులను పరామార్శించారు. ఆయన వెంట పలువురు బిఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి సిఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలి

## - పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు
## - ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికునిలా పనిచేయాలి
## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి సిఎం కేసీఆర్ కు కానుకగా అందించాల్సిన బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పై ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంటలలో పార్టీ బలోపేతం పార్టీలో వివిధ కమిటీల నూతన నియామక ప్రక్రియలను గూర్చి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తాను ప్రతి నాయకునికి, కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రతి గడపగడపకు తిరుగుతూ సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో జెండా ఎగురవేయడానికి నిర్విరామంగా కృషి చేస్తూ ఉంటానని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామశాఖతో పాటు వివిధ రకాల అనుబంధ శాఖలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి గ్రామ శాఖలు, అనుబంధ శాఖలు కీలకమని అన్నారు. రాబోయే ఎన్నికల వరకు ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఒక ఎమ్మెల్యే అభ్యర్థి అనుకుని గ్రామాల్లో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో గ్రామ కమిటి అనుబంధ కమిటీలతో పాటు గ్రామంలో వివిధ రంగాలలో ప్రముఖులు కుల సంఘాల ముఖ్యులు వారి వివరాలతో పాటు వారి సూచనలు, సలహాలు పార్టీ బలోపేతానికి తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఈనెల 16వ తేది వరకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో పూర్తిస్థాయి కమిటీలు వేయాలని సూచించారు. నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని అందుకోసం పాత, కొత్త అనే తేడా లేకుండా నాకు అందరూ సమానమేనని ఎమ్మెల్సీ వివరించారు. అందరం బిఆర్ఎస్ పార్టీ జెండా కింద పనిచేయాలని అన్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు అనుమతితో మండల కమిటీలు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఆసక్తి ఉన్నవారు పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారు ఆయా మండలాల ఎంపిపిలకు, జడ్పిటిసిలకు పేర్లు ఇవ్వాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీని ఇతర పార్టీల నాయకులు విమర్శించినప్పుడు మన పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ప్రెస్‌మీట్‌లో సోషల్ మీడియా వేదికగా ఎక్కడికక్కడ ఖండించాలని దిశ నిర్దేశం చేశారు. పార్టీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇతర పార్టీలలో ఉన్న నాయకులను ప్రతి పక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజల పరిస్థితి వివరించి వారికి కనువిప్పు కలిగేలా చేయాలని ఆయన అన్నారు. గ్రామ కమిటీలు అనుబంధ కమిటీల నియామకంలో, నియోజకవర్గ స్థాయిలో మానిటరింగ్ చేయడానికి పార్టీ ఆదేశాలనుసారం ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొల్నేని సత్యనారాయణ రావు పర్యవేక్షిస్తారని తెలిపారు.

# బాండ్ పేపర్‌కు పిండ ప్రదానం

## - ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని వినూత్న నిరసన



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త:** మండలంలోని కొండ్రికర్ల గ్రామానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వ్రాసిచ్చిన బాండ్ పేపర్‌కు గ్రామ పంచాయితీ పాలకవర్గం, గ్రామస్థులు పిండ ప్రదానం చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మండలంలోని కొండ్రికర్ల, కొనరావుపేట గ్రామాల పంచాయితీ పాలకవర్గం సభ్యులు వినూత్నంగా పిండ ప్రదానం చేసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలు క్రితం స్థానిక ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గ్రామానికి ప్రచారం కోసం వచ్చిన సమయంలో అధికార పార్టీ అభ్యర్థిని ఎంపిటిసిగా గెలిపించిన రెండేళ్ళలో కొండ్రికర్ల, కొనరావుపేట గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మిస్తానని బా ండ్ పేపర్ రాసిచా ్చరు. బ్రిడ్జి నిర్మాణం అయితే వేములవాడ, గ్రామానికి చుట్ట పక్కల ఉన్న గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పడుతుందని ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఎంపిటిసిని ఇరు గ్రామస్థులు గెలిపించారు. రెండేళ్లలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తానని ఇచ్చిన హామీ నాలుగేళ్ళ సమయం గడిచినా విషయంను పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిన ఫలితం లేదని తెలిపారు. దీంతో కొండ్రికర్ల, కొనరావుపేట గ్రామాల పంచాయితీ పాలకవర్గం సభ్యులు, ప్రజలు వినూత్నంగా ఎమ్మెల్యే రాసిచ్చిన బాండ్ పేపర్‌ను ఫ్లెక్సీకి పిండ ప్రదానం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో కొండ్రికర్ల గ్రామ సర ్పంచ్ ఆకుల రాజగంగు, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్, మారు జనార్ధన్‌రెడ్డి, ఆనంద్, బద్దం రమేష్, రాకేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి కి పిఆర్టీయుటిఎస్‌ల వినతి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి ప్రాతినిధ్యం చేస్తున్న పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు,జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్‌రావు, చిట్నేని విజయ్‌కుమార్, సంగ శ్రీధర్, దేవేందర్, మహేష్, సతీష్‌రావు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టిఎస్‌పిఎస్‌సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష

**తిమ్మాపూర్, ప్రభాత వార్త** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలకు సోమవారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆన్‌లైన్ విధానంలో ఉదయం, సాయంత్రం పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఏఈఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. ఉదయం 1571 మంది అభ్యర్థులకు 826 అభ్యర్థులు (52.58 శాతం), మధ్యాహ్నం 825 (52.51 శాతం) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ వివరించారు.

# బీరప్ప దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** కురుమల కులదైవం అయిన బీరప్ప స్వామి కమరాతి దేవక్క కళ్యాణ మహోత్సవం,పట్నాలు సందర్భంగా బీరయ్య ఆలయంలో బీరయ్య దేవుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించిన ఆలయ కార్యవర్గ సభ్యులు.

# కెడిసిసి బ్యాంకు నూతన భవన ప్రారంభం

## - 59 కోట్ల నష్టం నుండి 91 కోట్ల లాభాల బాటలో బ్యాంకు - వినోద్ కుమార్
## - డిపాజిట్లపై అత్యధిక వడ్డీరేటు ఇస్తున్న బ్యాంకు కేడీసిసిబి - కొండూరి రవీందర్‌రావు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని ఆవునూరు గ్రామంలోని ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవం టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం నీటి సమస్య లేదని రైతులకు ఆర్థిక అభివృద్ధి అవసరమని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల బలోపేతానికి కృషిచేసిందని, నేడు కేడీసిసి బ్యాంకులో డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తుందని ఇట్టి సేవలను రైతులంతా గమనించాలని అన్నారు. ఈ సహకారసంఘ సభ్యులే బ్యాంకు యజమానులని దానిని అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో త్వరలో ప్రారంభం అయ్యే వాటితో కలిపితే 72 బ్రాంచ్‌లు ఉన్నాయని వంద బ్రాంచులకు పెంచడమే నా అభిలాష అని కొండూరు రవీందర్‌రావు అన్నారు. 2005వ సంవత్సరంలో 59 కోట్ల నష్టాల్లో ఉన్న బ్యాంకు తెలంగాణ సిద్ధించాక ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో 2023 సంవత్సరంలో 91 కోట్ల లాభాల్లో సహకార సంఘం బ్యాంకులు ఉండడం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. ఒకప్పుడు విదేశాలకు వెళ్లి విద్యనభ్యసించాలంటే సామాన్యుడికి సాధ్యపడేది కాదని కానీ మన సంఘం సభ్యుల పిల్లలు చదువుకోవడానికి ఈ సంవత్సరం సుమారు 550 మంది విద్యార్థులకు లోన్ సౌకర్యం కల్పించి వారి విదేశీ విద్యకు సహకరించామని అన్నారు. కేంద్రం ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసే నిర్ణయాలను తీసుకుంటూ పేద కంటే పెద్దవారికే సహకరిస్తున్నారని ఆరోపించారు. మన ప్రాంతంలో ఓ బ్యాంకు ఏర్పాటు జరిగింది అంటే ఆ గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడుతాయని తెలిపారు. రైతులంతా పంట వైపే కాకుండా పాడి వైపు కూడా ఆలోచించాలని అప్పుడే పాడి పంటలతో గ్రామాలు ఆర్థికాభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 17500 కోట్ల రుణాలు మంజూరు చేయాలని పాలకవర్గం నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులంతా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పిడి మోహన్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్, సీతవో సత్యనారాయణరావు, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ తన్నీరు బాపురావు, వైస్ చైర్మన్ మెరుగు రాజేశంగౌడ్, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపీటీసీ సొల్ల లలిత, రైతుబంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బద్ధి భాను, వేణు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, రామలక్ష్మణపల్లె దమ్ము రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణలోనే... నంబర్ వన్ కరీంనగర్ డెయిరీ

## - కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు

**మానకొండూర్, ప్రభాతవార్త :** పాల ఉత్పత్తిలో స్వచ్ఛత, నాణ్యతకు మారుపేరు...తెలంగాణలోనే నంబర్ వన్ కరీంనగర్ డెయిరీ అని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మానకొండూర్ మండలంలోని వెల్ది (లక్ష్మీపూర్)గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నూతనంగా డెయిరీ పార్లర్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ డెయిరీ పార్లర్ ప్రారంభోత్సవానికి ఎం.డి.శంకర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ రుద్రారం లక్ష్మీసాయికుమార్‌తో కలిసి కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 76 పార్లలను ప్రారంభించామని తెలిపారు. రైతులకు, ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని ఉద్దేశంతో ప్రతి మండలంలో కరీంనగర్ డెయిరీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ డెయిరీ అభివృద్ధి కోసం ఎంపిఐ సంస్థల అధ్యక్షులు, పాడి రైతులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర్డు డైరెక్టర్ నారాయణరెడ్డి, కరీంనగర్ మేనేజర్‌లు సిహెచ్ సుధాకర్, రాజశేఖర్‌రెడ్డి, విష్ణు, టీఎస్‌యులు ఇంచార్జ్ బాబు, సూపర్‌వైజర్ జక్కు కుమారస్వామి, నవీన్, సంజీవ్, భాస్కర్, శ్రీనివాస్, గ్రామాల ఎంపిఐ సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హోంగార్డుల సంక్షేమం కోసం హెల్త్ కార్డులు

**- జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజు రాయితీ**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల బ్యూరో, మే 08, ప్రభాతవార్త:** రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరంగా అండగా ఉండేందుకు హెల్త్ కార్డులను అందజేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డు సిబ్బందికి ఫీజు రాయితీలో బాగంగా హెల్త్ కార్డులను అందజేశారు. జిల్లాలో పని చేస్తోన్న 202 మంది హోంగార్డులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) వారితో మాట్లాడి రాయితీని కల్పించారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినపుడు ఆసుపత్రిలో ఉచితంగా ఓపి, ఇన్ పేషెంట్, లాబ్‌కు సంబందించి రాయితీ ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలోని 43 ప్రైవేటు





ఆసుపత్రుల యజమానులు, డాక్టర్లు సానుకూలంగా స్పందించి ఆసుపత్రుల ఖర్చులలో రాయితీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని హోంగార్డులకు మునుపెన్నడు లేనివిదంగా హెల్త్ కార్డులను అందించడం జరిగిందన్నారు. హోంగార్డులు, కుటుంబ సభ్యులకు ఆరోగ్యం కోసం తమ వంతు సహాయంగా అందజేసినట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని 30, వేములవాడలో 10, ముస్తాబాద్‌లో 2, ఎల్లారెడ్డిపేటలో ఒక ప్రైవేటు ఆసుపత్రుల్లో హెల్త్ కార్డు ఉండడంతో ఉచితంగా ఓపి చూస్తారని అలాగే చికిత్స పొందితే, లాబ్‌లో రాయితీ లబిస్తుందన్నారు. సిబ్బంది కూడ చెడు అలవాట్లకు బానిస కాకుండ ఉండాలని ఆరోగ్యంగా ఉన్నపుడే ప్రజలకు సమర్ధవంతంగా పని చేయగలుగుతామని ఎస్పీ తెలిపారు. చికిత్స పేమెంట్‌లో ఖర్చుల రాయితీ అడగగానే ఇవ్వడానికి ఒప్పుకున్న ఆసుపత్రుల యజమానులకు, డాక్టర్లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ అనిల్ కుమార్, ఆర్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు వచ్చేంత వరకు పోరాటం

**కోరుట్ల, ప్రభాతవార్త:** సంగెం రోడ్‌లోని జంబిగద్దె ప్రాంతంలో గల 922, 923సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు భూపోరాటం కొనసాగుతుందని సీపీఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు అన్నారు. గత నెలలో నివేశ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వందలాది మంది గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ సిబ్బంది తొలగించడం సరికాదన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భూపోరాటంకు మద్దతు తెలుపుతున్నామన్నారు. పట్టణంలో సంపూర్ణ సర్వే చేసి రెండువేల మంది నిరుపేదలు ఉన్నట్లు వారికి డబుల్ బెడ్ రూంలు ఇస్తామని కేవలం 80ఇండ్ల వరకే ఇచ్చి మిగితా వారికి మొండి చేయి చూపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతినాయక్, బాలకృష్ణ, రమేష్, రజియాసుల్తానా, రిహానబేగం,




మమత, జ్యోతి, ఉమా, హేమలత, రాధ, మహేష్, రాంబాబు, రామయ్య, వంశీకృష్ణ, గణేష్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి,కాంగ్రెస్ రెండూ ఒక్కటే

**- ప్రజలను తప్పుద్రోవ పట్టించడం సరికాదు - కేంద్రాన్ని నిలదీసే బాధ్యత మీకు లేదా...?**
**- కెసిఆర్ టార్గెట్‌గానే జీవన్‌రెడ్డి రాజకీయాలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** బిజెపి,కాంగ్రెస్ రెండు ఒకటేనని అన్ని తెలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుసరిస్తున్న ద్వంద వైఖరిని విడిచిపెట్టాలని రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుసరిస్తున్న రాజకీయం చూస్తుంటే విడ్డూరంగా ఉందని ప్రజలకు వాస్తవాలను చెప్పడం మానేసి రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు.సర్పంచ్‌లకు అనేక కష్టాలను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోందని జీవన్ అన్నారని,అన్ని తెలిసిన జీవన్‌రెడ్డి కేంద్రం నుండి రావాల్సిన నిధుల జాప్యంతోనే ఈ సమస్య అని తెలిసినా ఏనాడు కేంద్రాన్ని కానీ ఎంపి అర్వింద్‌ను నిలదీసిన దాఖలాలు లేవన్నారు.కేవలం కెసిఆర్ టార్గెట్‌గానే జీవన్ రాజకీయాలు చేస్తాడని గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిజెపితో కుమ్మక్కైన సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. బిజెపితో ములాఖత్ అయ్యి బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద జల్లడమే జీవన్‌రెడ్డి పనిగా పెట్టుకొన్నడన్నారు.తెలంగాణ ప్రజల ఓట్లు కావాలి కానీ తెలంగాణ ప్రజలకు కేంద్రం నుంచి న్యాయంగా రావాల్సిన వాటిపై పట్టింపులేదన్నారు.విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ఏనాడు జీవన్ రావాల్సిన 4 వేల మెగావాట్ల విద్యుత్ వంటి ఎన్నో విషయాలు ఉన్నా ఏనాడు కేంద్రాన్ని నిలదీయడం లేదన్నారు.కేవలం రాజకీయ లబ్ధికోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నాడని ఈ పద్దతి మానుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు.తెలంగాణ ప్రభుత్వంలోనే పల్లెలకు మహర్దశ పట్టిందని పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కింద అభివృద్ది




కోసం అత్యధిక నిధుల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు.గత ఎన్నికల్లో జీవన్‌రెడ్డి బిజెపితో కలిసి పనిచేసిన ముచ్చట ప్రజలందరికీ తెలుసని,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని జీవన్‌రెడ్డి డమ్మీగా మార్చడం ఖాయమని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి,కెసిఆర్ నీళ్లు,కరెంటు,పెట్టుబడి సాయం ఇవ్వకుండానే ఇంతపెద్ద మొత్తంలో పంటల దిగుబడి వస్తుందా అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వేల ఎకరాలు పంటలు పండుతున్నాయని,జీవన్‌రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అసత్యప్రచారాలు మాని నిజాలను చెప్పడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచించారు.సర్పంచులకు బిల్లులు చెల్లింపులు జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచుల ఫోరం చెరుకు జాన్,గంగాధర్,ప్యాక్స్ చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, సందీప్‌రావు,సర్పంచులు దామోదర్, మహేశ్వర రావు, తిరుపతి, రాజేశ్వర రెడ్డి, నాయకులు నాదెం శంకర్,ఎల్ల రాజన్న, అజన్న,రౌతు గంగాధర్‌తోపాటు పలువురు ఉన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదు

**- సిపిఎం జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని సిపిఎం జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల క్రితం నియామకాలు చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల తర్వాత రెగ్యులర్ చేస్తామని, గతంలో హామీ ఇచ్చిన రాష్ట్ర సిఎం కేసీఆర్ వారి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న కార్యదర్శులను ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తూ వారిని అవమానానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. 10 రోజుల నుండి సమ్మె చేస్తున్న కార్యదర్శుల దగ్గరికి వెళ్లి కనీసం వారిని పరామర్శించే అంత సమయం లేకపోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని అన్నారు. సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.



## ప్రశాంతంగా టిఎస్పిఎస్సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** టిఎస్ పిఎస్సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన టిఎస్పిఎస్సి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష కేంద్రమును కలెక్టర్ సోమవారం సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఏఈఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. ఉదయం 1571 మంది అభ్యర్థులకు గాను 826 అభ్యర్థులు(52.58%) మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 825(52.51%) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైనా పారమిత విద్యార్థులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ ఒకినావా గోజురాయ్ కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ




పోటీలలో కటా, కుమితి విభాగాల్లో సబ్ జూనియర్ క్యాటగిరి 6వ తరగతికి చెందిన సీహెచ్.వర్షిణి 51కేజీ వేయిట్ క్యాటగిరిలో, 3వ తరగతికి చెందిన సీహెచ్.అమృత్విక 20 కేజీస్ వెయిట్ క్యాటగిరిలో ఎంపికైయ్యారని పాఠశాల ప్రధానోపధ్యాయుడు సంజయ్ భట్టా చార్య తెలిపారు. ఈ నెల 10,11,12,13,14వ తేదీలలో మేలేషియాలోని ఐపోలో జరగనున్న అంతర్జాతీయ కరాటే పోటీలకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన పారమిత స్కూల్ నుండి కరాటే క్రీడలో ఇద్దరు విద్యార్థులు పాల్గొంటారని, ఈ మెగా ఈవెంట్‌లో మన దేశంతోపాటు 22 దేశాలు పాల్గొననున్నాయని, అంతర్జాయతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మన దేశానికి, రాష్ట్రానికి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్‌రావు, రశ్మిత, వినోద్‌రావు, ప్రసూన, వియుఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, హరిప్రియ, కరాటే మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి గంగుల జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి గంగుల కమలాకర్ జన్మదినం పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు, నగర మేయర్ యాదగిరి, సునీల్‌రావు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర అధ్యక్షులు షౌకత్, నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నారదాసు వసంత్‌రావు, నరేందర్, చుక్క శ్రీనివాస్, బోనాల రాజు, శ్రీకాంత్ ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే సేవాదళ్ లక్ష్యం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** కోరుట్ల పట్టణంలోని నిరుపేదల ఆకలి తీర్చడమే కోరుట్ల సేవాదళ్ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ముందుకు సాగుతున్నామని సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు అన్నారు. పట్టణంలోని 24వ వార్డుకు చెందిన దారిశెట్టి రంజిత్ రెండో సంవత్సరీకం సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు సోహెల్, కండ్లి భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**- నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

**- యాదవ సంఘం భవన నిర్మాణం గంగపుత్ర ఆలయ విస్తరణానికి భూమిపూజ**



గంభీరావుపేట, ప్రభాతవార్త : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కృషిచేసు_న్నట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఐదు లక్షలతో నిర్మించ తలపెట్టిన యాదవ సంఘం భవనం 6.5 లక్షలతో గంగపుత్ర సంఘం ఆలయ విస్తరణ పెంచడానికి 1 లక్ష 50 వేలతో బోరు మోటార్ ఏర్పాటుకు రెండు లక్షల జిల్లా కోఆప్షన్ సభ్యుని నిధులతో మురికి నీరు చెరువులో కలవకుండా డ్రైనేజ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పలు గ్రామాలలో అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తిచేయనున్నట్లు తెలిపారు. మరో వారం రోజులలోపు మండలంలో మిగిలిన అన్ని సంఘాల భవన నిర్మాణాలకు భూమిపూజ చేయనున్నట్లు వివరించారు. అభివృద్ధిలో గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ దేశంలోనే గుర్తింపు పొందడం రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అద్దం పట్టడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు, ఎంపీపీ వంగ కరుణ, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, వైస్ ఎంపీపీ లత, జిల్లా కోఆప్షన్ సభ్యులు హైమద్, ఎంపీటీసీ నాగారపు భాగ్య, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సురేందర్‌రెడ్డి, దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, లింగం యాదవ్, చెవుల మల్లేశం, వహీద్, పిట్ల శ్రీమతిరెడ్డి, మల్ల రాజనర్సులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



తంగళపల్లి, ప్రభాతవార్త : హైదరాబాదులోని సరూర్ నగర్‌లో జరిగే ప్రియాంక గాంధీ నిరుద్యోగ సంఘర్షణ బహిరంగ సభకు తంగళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్తూ మార్గమధ్యలో పొన్నం ప్రభాకర్‌గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్‌జిల్లా యువజన ప్రధాన క్యాదర్శి మునిగల రాజు, గుగ్గిల్ల శ్రీకాంత్, చోటు, బాలు, పర్శరాములు, వాసు, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో మాజీ ఎంపీ పొన్నం జన్మదిన వేడుకలు...**

తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో ఉన్న శ్రీ వాస చారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొన్నం రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడమల భూపాల్‌రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, కొంపెల్లి శ్యామ్, ఎండీ సలీమ్, అనుష్, రాహుల్, సనిష్, రమణారెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చందుర్తి, ప్రభాతవార్త : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ భూమయ్య అన్నారు. సోమవారం రుద్రంగి మండలం మానాల, బడితండా గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానాల పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతితో కలిసి భూమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేసు_న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్లూరి మానస, గుగులోతు మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు శ్యాంసుందర్, మానాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబర్సింగ్, వీడీసీ చైర్మన్ జక్కు జలంధర్, పీఏసీఎస్ డైరెక్టర్లు కోడూరి రమేష్, రఘు, లింగారెడ్డి, సీఈవో బాధనవేణి రాజారాం, నాయకులు తిక్క భూమయ్య, జక్కు వంశీ, రవి, శంకర్, సహకార సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మాజీ ఎంపీ పొన్నం జన్మదిన వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషిచేసిన పొన్నం ప్రభాకర నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు బాణాల రవీందర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఇందూరి మధు, భీమరాజు కనకరాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు గంట మల్లేశం, ఏసుదాసు, వెంకటేశం, అంజయ్య, కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల పర్శరాం, దూది శ్రీనివాస్, పెంట శ్రీకాంత్, శేఖర్, హన్మంతరెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ డిక్లరేషన్‌సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



చందుర్తి, ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ నేతృత్వంలో జరిగిన నిరుద్యోగ డిక్లరేషన్ సభకు చందుర్తి మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ప్రియాంక గాంధీ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి అన్నారు. హైదరాబాదు తరలివెళ్లిన వారిలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, ఇందూరి మధు, మ్యాకల గణేష్, బాణాల రవీందర్‌రెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించండి...

**- కలెక్టరేట్‌కు తరలిన సర్పంచ్‌లు**

**- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న సర్పంచులు**



చందుర్తి, ప్రభాతవార్త : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని చందుర్తి మండల సర్పంచులు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు ఆధ్వర్యంలో మర్రిగడ్డ సర్పంచి నేతికుంట జలపతి, ఎన్గల్ సర్పంచి లింగంపల్లి సత్తయ్య, జోగాపూర్ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ అంచె సుమ శ్రీహరిరెడ్డి, రుద్రంగి గ్రామ సర్పంచి తర్రె ప్రభలత-మనోహర్లతో పాటు మిగతా గ్రామాల సర్పంచులు పెండింగ్ నిధుల విడుదల కోసం కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. ఒక్కొక్క గ్రామపంచాయతీకి 20 నుండి 30 లక్షల వరకు బిల్లులు రావాల్సిన ఉందని, అప్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు సిద్ధం కాగా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పెండింగ్ బిల్లుల కోసం సర్పంచులు ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో సైతం నిరసన వ్యక్తం చేశారు.

## ప్రియురాలి ఇంటిముందు ప్రియుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య



వేములవాడ, ప్రభాతవార్త : ప్రియురాలు ఇంటిముందు ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుడు తన గూడ్స్ వాహనంపై అర్ధరాత్రి యువతి ఇంటికి చేరుకొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోగా పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. యువతి కుటుంబ సభ్యులు 100 డయల్ కి ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే లోపే మృతిచెందాడు. మృతుడు నిజాంబాద్ జిల్లాకు చెందిన అండె రవితేజగా గుర్తించారు. ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసు_న్నారు.

# మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ప్రతిపక్షనాయకుల ముందస్తు అరెస్టు

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ గోదావరిఖనికి వస్తున్న సందర్భంగా పోలీసులు మంథని పట్టణంలోని వివిధ ప్రతిపక్ష పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. సోమవారం తెల్లవారు జామునే వీరిని ఇండ్లనుండి పోలీసుస్టేషన్‌కు తీసుకవచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తుందని ప్రశ్నించే వారిని అణగదొక్కే విధంగా చూస్తుందన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులను వారు తీవ్రంగా ఖండించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన విధంగా బుద్దిచెపుతారని వారు పేర్కొన్నారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో బిజెపి నాయకులు పోతరవేన క్రాంతికుమార్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, ఎరుకల ప్రవీణ్, మానెల విస్సన్న, మానెం సత్యనారాయణ, సిపిఎం నాయకులు బూడిద గణేష్ తదితరులు ఉన్నారు.

**చందుపట్ల సునిల్‌రెడ్డి హౌజ్ అరెస్టు**

గోదావరిఖనిలో మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఏలాంటి ఆందోళన లు చేపట్టకుండా బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్‌రెడ్డిని పోలీసులు సోమవారం హౌజ్ అరెస్టు చేశారు. సునిల్‌రెడ్డి బయటకు వెళ్లకుండా తెల్లవారుజామునుండే వారి ఇంటిలో పోలీసులు ఆయనను బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత పాలనను మరిపిస్తుందని ప్రజాసమస్యలను పరిష్కరించకుండా ఆర్భాటాలు చేయటం జరుగుతుందన్నారు. భారతీయ జనతాపార్టీని చూసి బిఆర్ఎస్ పార్టీ భయపడుతుందన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు బూడిద తిరుపతి తదితరులు ఉన్నారు.

# చిత్తశుద్ది ఉంటే ధర్మారంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తిచేయండి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ది ఉంటే అంసపూర్ణంగా ఉన్న ధర్మారం గ్రామంలో ఉన్న 22డబుల్‌బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి పేదవారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ది తాను చేసినట్లు జడ్పీచైర్మన్ చెప్పుకోవటం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. సోమవారం జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన గ్రామంలోని అంసపూర్ణంగా ఉన్న డబుల్‌బెడ్‌రూం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ పుట్ట మదు మండలంలోని ధర్మారం గ్రామాన్ని తానే అభివృద్ది చేశానని చెప్పుకోవటం హస్యాస్పదమన్నార. ఇక్కడ నిర్మాణంలో అగిపోయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సందర్శించి అభివృద్ది గురించి మాట్లాడాలన్నారు. గతంలో గాడుదల గండి వద్ద రోడ్డు వెడల్పుకాగా దానిని నేనే చేశానని చూపిస్తు చెప్పుకోవటం కాదని అక్కడి రోడ్డు గత కాంగ్రెస్ పాలనలోనే వెడల్పు అయినట్లు ఆయన తెలిపారు. ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అర్హులైన 500 మందికి పైగా ఇందిరమ్మ ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు దక్కుతుందన్నారు. ప్రస్తుతం ధర్మారం గ్రామానికి 22 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇచ్చి దానిని అంసపూర్తిగా ఉంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. గ్రామంలో కేవలం 22మందికి కాకుండా అర్హులైన అందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని సిసి రోడ్లతో పాటు బిట్టుపల్లి చెరువు అభివృద్ది చెక్‌డ్యాంతో పాటు ప్రభుత్వ వైద్యశాల మొదలైన అభివృద్ది పనులు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో జరిగాయన్నారు. అభివృద్ది విషయంలో తమ నాయకుడు శ్రీధర్‌బాబును విమర్శించే ముందు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంజర్ల శేఖర్, మంథని సత్యం, రావికంటి సతీష్, ఆర్ల నాగరాజు, నాగుల రాజయ్య, అయిలి ప్రసాద్, ధర్మారం గ్రామ అధ్యక్షుడు పుల్ల రవి, వార్డు సభ్యుడు సమత సదయ్య, మాజీ సర్పంచ్ గడ్డ రాజాగౌడ్, యూత్ ఉపాధ్యక్షుడు కొయ్యల దేవేందర్, నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, పోగుల మహేందర్, సాగర్, భీమోజ్ రాజయ్య, బండ కిశోర్‌రెడ్డి, సడవలి, కెక్కెర్ల సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి అందజేయాలి

**- ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహారాజ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సదానందంకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంతోనే నేటి చట్టాలు అమలవుతున్న దృష్ట్యా భారత రాజ్యాంగం ఆవశ్యకత ప్రతి పౌరునికి, భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలననే లక్ష్యంతో ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ఆదేశాలతో జిల్లా కేంద్రాలలో కలెక్టర్లకు, మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు వినతి పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు వారు సంఘీభావ ంతెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు శనిగరపు రాము, జిల్లా నాయకులు ఆవునూరి సతీష్, ఏదుల శంకర్, కాదాసి రమేష్, శనిగరం క్రిష్ణ, ఆరెపల్లి అమర్, రాజు, భానయ్య తదితరులున్నారు.

## భక్తి శ్రద్దలతో సంకటహరి చతుర్థి పూజలు

మంథని - ప్రభాతవార్త

సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం అత్యంత భక్తిశ్రద్దలతో భక్తులు పట్టణంలోని మహాగణపతి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ప్రతినెలలో ఒకసారి వచ్చే సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణలోని తమ్మచెరువుకట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. వైశాఖమాసంలో వచ్చిన సంకటహర చతుర్థి సందర్భంగా మహాగణపతికి 121 మోదుకలు సమర్పించటంతో పాటు దుర్వాలు నివేదించటం ఎంతో శ్రేయస్కరమని భక్తులు భావిస్తారు. ఈ సంకటహర చతుర్థి మంథని పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. సంకటహర దీక్ష చేపట్టిన భక్తులు చంద్రోదయం అనంతరం ఉపావాస దీక్షను విమరిస్తారు. ఈ సందర్భంగా దేవాలయం పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము దేవాలయాన్ని అందంగా అలంకరించారు.

## మృతి చెందిన సింగరేణి కార్మికుని భార్యకు ఉద్యోగ నియామాకం

రామగిరి - ప్రభావార్త



సింగరేణి ఓసి 1సిహెచ్‌లో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్న బట్టి జయంత్‌కుమార్ ప్రమాదవశాత్తు మృతిచెందగా అతని బార్య బట్టి సాహిత్యకు సోమవారం జిఎం కార్యాలయంలో ఆర్జీ3 ఇంఛార్జీ జిఎం రాధాకృష్ణ ఉద్యోగ నియామక పత్రాన్ని అందించారు. 2023 ఫిబ్రవరిలో ప్రమాదవశాత్తు జయంత్‌కుమార్ మృతిచెందాడు. ఈ కార్యక్రమంలో టిబిజికెస్ ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, పర్సనల్ డిజిఎం విలాస్ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారులు రాజేశం, సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇండక్షన్ శిక్షణ తరగతుల ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులతో వివిధ ఉద్యోగాలలో అంతర్గత ఖాళీలను భర్తీ చేసే క్రమంలో విద్యార్హతలు కలిగి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 17 మందికి 12 రోజుల పాటు నిర్వహించే ఇండక్షన్ శిక్షణా తరగతులు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని నిమ్ శిక్షణా కేంద్రంలో ప్రారంభోత్సవానికి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన ఇంటర్నల్ ఉద్యోగులలో జూనియర్ సైంటిఫిక్ అధికారులు, జూనియర్ ఎస్టేట్స్ అధికారులు, జూనియర్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, జూనియర్ అకౌంట్స్ అధికారులు ఉన్నారు. ఈ శిక్షణలో వారికి బొగ్గు ఉత్పత్తి రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ, బొగ్గు నాణ్యత, పౌర సంబంధాలు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, టర్మినల్ బెన్‌ఫిట్స్, వెల్ఫేర్, కమ్యూనికేషన్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్, రెస్క్యూ, ఐటి సర్వే, విజిలెన్స్ తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్ డిజిఎం ఎస్డి హుస్సేనీ, పదోన్నతి పొందిన ఎగ్జిక్యూటీవ్‌లు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



శ్రమశక్తి అవార్డు గ్రహీత తీగుట్ల నంబయ్యను ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో సోమవారం టిబిజికెఎస్ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ ఆవునూరి రాజేశం అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, పిఇ దుర్గా ప్రసాద్ హాజరై శ్రమశక్తి అవార్డు గ్రహీత తీగుట్ల నంబయ్యకు గజమాల వేసి, శాలువా కపన్పి ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకోవడం పట్ల నంబయ్యను వారు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఓడి రామక్రిష్ణ, టిబిజికెఎస్ బ్రాంచి సెక్రటరీలు కర్క శ్రీనివాస్, సిరంగి శ్రీనివాస్, సేఫ్టీ కమిటీ మెంబర్ బర్ల రవీందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు బొమ్మ అంజయ్య, జి.శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల సుధాకర్, ఎస్.నాగేశ్వర్, టిబిజికెఎస్ సెక్షన్ ఇన్‌ఛార్జిలు, డెలిగేట్స్, కార్యకర్తలు, ఇంజనీర్స్ ఎం.జనార్ధన్, పి.శివకోటయ్య, ఆయూబ్ పాషా, అధిక సంఖ్యలో ఉద్యోగులు, అన్ని సెక్షన్ల కార్మికులు, ఎంవి డ్రైవర్స్ తదితరులున్నారు.

## దివ్యాంగులకు అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలం లోని వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఆచార్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కొమిరిశెట్టి లావణ్య రమేష్ దంతపుల వివాహ దినోత్సవ సందర్భంగా వికాసం కేం ద్రంలో స్వీట్స్ పంపిణీ చేశారు. మాంసాహారంతో భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, ఎంపిడిఓ శశికళ, ఎంఈవో సురేందర్, ఎంపీవో ఫయాజ్ అలీ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ చందర్ రావు, ఎపిఎం శ్రీనివాస్, ఆచార్య ఫౌండేషన్ రాజేష్, శోభ, మహేష్, ప్రపూర్ణ, శశాంక్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# జనాభా తగ్గట్లు ముదిరాజులకు వాటా దక్కాల్సిందే

- మంత్రి కేటిఆర్ కృషితో 1300 కోట్లతో అతిపెద్ద ఆక్వా హబ్
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హనుమాన్లు
- లింగన్నపేటలో ముదిరాజుల సింహ గర్జన



గంభీరావుపేట, ప్రభాతవార్త : రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగిన ముదిరాజులకు జనాభా తగ్గట్లు వాటా దక్కాల్సిందేనని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హనుమాన్లు అన్నారు. సోమవారం గంభీరావు పేట మండలం లింగన్నపేట గ్రామంలో నిర్వహించిన ముదిరాజుల సింహ గర్జన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయ పార్టీల జెండా మోస్తూ హక్కులను శాసించాలన్నారు. మంత్రి కేటిఆర్ కృషితో మిడ్ మానేరు ప్రాజెక్టు నందు 1300 కోట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆక్వాహబ్ ఏర్పాటు చేయడం ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. 367 ఎకరాల విస్తీర్ణంలో 600 యూనిట్లు నెలకొల్పి దాదాపు పదివేల మందికి పైగా నిరుద్యోగులకు ఆక్వాహబ్ ద్వారా ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు వివరించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిపిన మంత్రి కేటిఆర్ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాన పదివేల నష్టపరిహారం ప్రకటించడం హర్షనీయమన్నారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉన్నత చదువులకై ఫోర్ ఫారెన్స్ ఓవర్సీస్ స్కీం ద్వారా ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తుండడం నిరుద్యోగులెవరు దుబాయ్, మస్కట్లకు వెళ్లి నష్టపోవాల్సిన అవసరం లేదన్నారు. సాఫ్ట్‌వేర్ ఉన్నత విద్య పూర్తిచేసిన నిరుద్యోగుల విషయమై మంత్రి కేటిఆర్ దృష్టికి తీసుకెల్లి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే రాష్ట్ర ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటిఆర్‌ను కలిసి ముదిరాజుల సమస్యలు వివరించనున్నట్లు పేర్కొన్నారు. అత్యధిక జనాభబా కలిగిన ముదిరాజులు హక్కులు సాధించేంత వరకు నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పర్శరాములు, ఆంజనేయులు, నారాయణ, దేవయ్య, పోచయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, నర్సింహులు, మల్లేశం, తిరుపతి, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వేసవి సెలవుల్లో జాగ్రత్తలు పాటించాలి

- గంగాధర సబ్ ఇన్స్పెకటర్ ఆఫ్ పోలీస్ పుల్లా అభిలాష్

గంగాధర ప్రభాతవార్త:



పాఠశాలలకు వేసవి సెలువులు ప్రకటించిన దృష్ట్యా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని గంగాధర సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అభిలాష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సరదా కోసం మిత్రులతో కలిసి సమీపంలో ఉండే చెరువులు, బావుల్లో ఈతకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులు సరాదాకు ఈతకు వెళ్లి చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. సరాదాకు వెళ్లిన పిల్లలకి బావులు, కుంటల్లో లోతు తెలియక ప్రమాదంగా మారే అవకాశంఉంది గతంలో ఎంతోమంంది చనిపోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇంట్లో ఎవరికి చెప్పకుండా ద్విచ్చక్ర వాహానాలు కార్లును నడిపేందుకు రోడ్డు ఎక్కి ప్రమాదాలు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని, ద్విచక్ర వాహానాలు, కార్లను మైనర్ పిల్లలకు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. మైనర్ బాలురు ద్విచ్చక్ర వాహనాన్ని నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులపై కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి బావిబారత పౌరులని గుర్తు చేశారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన సర్పంచులు తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజు సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ప్రథమ పౌరుడిగా ఎన్నికై గ్రామ అభివృద్ధి పథంలో నిరంతరం పాటుపడుతూ ప్రజల మధ్యలో మెదులుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతీ పనిని ముందుగా పూర్తిచేసి గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో ముందున్నామని, గ్రామంలోని స్మశాన వాటికలు, మురుగు కాలువలు, సీసీ రోడ్లు తమ స్వంత డబ్బులతో పాటు అప్పుగా తీసుకువచ్చిన డబ్బులతో చేపడుతున్నామన్నారు. బిల్లులు ప్రభుత్వం నుండి సకాలంలో రాక అప్పుల బాధతో మానోవేదనకు గురవుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ డబ్బులు బ్యాంకులలో వేసి ఫ్రిజ్ చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులకు సంబంధించిన పనులు అధికారులు నెలలకొద్ది ఎంవి రికార్డు చేయకపోవడంతో బిల్స్ తీసుకోవడం లేటవుతుందని, ఎనిమిది మాసాలలో తమ పదవీకాలం ముగుస్తున్నందున మాకు చెల్లించాల్సిన బిల్లులు సకాలంలో చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. వారం రోజుల్లో తమ బిల్లులపై సానుకూలంగా స్పందించని యెడల భవిష్యత్ కార్యాచరణలో భాగంగా గ్రామపంచాయతీలకు తాళం వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లను ఎంపీడీవో కార్యాలయంలో పెడతామని హెచ్చరించారు.

## ఘనంగా బీరప్ప జాతర మహోత్సవం

తంగళపల్లి, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డు తుక్కరావుపల్లెలో జరుగుతున్న బీరప్ప జాతర మహోత్సవంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జగ్గాని మల్లేష్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరించిన డిఎస్పీ



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ పట్టణంలో ఈ నెల 12న జరిగే హనుమాన్ శోభాయాత్ర గోడపత్రికను డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సిఐ ఎ ా ం స ే ట ే ష సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ వేములవాడ సభ్యులు మోటూరి మధు, మొట్టల మహేష్, బోనాల శివ, గడప కిషోర్‌రావు, గోపి, సాయి, హరీష్, విశాల్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ పొన్నం జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్ఉయలు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ హమీద్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోరులో పొన్నం ప్రభాకర్ ముఖ్యపాత్ర పోషించారన్నారు. ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఘనత పొన్నంకే దక్కుతుందని పేర్కొన్నారు. మునుముందు ఎన్నో పదవులు అధిష్టించి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పక్షాన పొన్నం ప్రభాకర్‌కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగంటి నరసింహులు మేడా భాస్కర్, పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజబోయిన లచ్చయ్య, విఠల్‌గౌడ్, ఏడబోయిన ప్రభాకర్, జంగం రాజు, శ్రీనివాస్, మహేష్, మైనారిటీ నాయకులు, మొహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎంపి పొన్నం జన్మదిన వేడుకలు



రామడుగు ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలలో భాగంగా చొప్పదండి నియోజక వర్గ నాయకుడు నాగిశేఖర్ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినఅనంతరం కేక్ కట్ చేసిన స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా నాగిశేఖర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ అదిష్టానంతో చర్చలు జరిపి క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. కరీంనగర్ ఎంపిగా ఉన్న సమయంలో పార్లమెంట్ పరిదిలో అనేకఅభివృద్ధి కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మాజీ మండల పార్టీ అద్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, చిలుక ప్రవీణ్, పొన్నం శంకరయ్య, పిండి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యాక్షులు మాణిక్యం, కర్ణ శ్రీనివాస్, మోహ్మద్ యూనిస్, నీలం దేవకిషన్, నెరెళ్ల మల్లేశం, తాడికొండ రాజు, చందా అనిల్, వెంకటి తదితరులు పాల్గోన్నారు.

## వట్టెం బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న తుల ఉమ



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మండలం వట్టెంల బీరప్ప ఉత్సవాల్లో కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన , బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ పాల్గొని ప్రత్యేక పూజలు చేశవారు. వారివెంట బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం, చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనకయ్య దర్శించుకున్నారు. అనంతరం వట్టెంల కురుమ సంఘం అధ్యక్షులు ఎగుర్ల అనిల్, కమిటీ సభ్యులు సన్మానించారు.

## పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** బాధితులకు సత్వర న్యాయం జరగాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 32 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, భార్యభర్తల మధ్య వివాదాలు, ఫైనాన్స్, గల్ఫ్‌కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన సమస్యలపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కొడిమ్యాల మండలానికి చెందిన ఒక వ్యక్తి 9 మందిని మలేషియాకు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన విషయంలో విచారణ జరిపి కేసు నమోదు చేయాల్సిందిగా మల్యాల సిఐ రమణమూర్తికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



## ప్రజావాణికి వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు మంద మకరంద్ బిఎస్‌లతతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

– ఎంపిపి చిలుక రవీందర్



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల స్థాయి క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడోత్సవాల సన్నాహక సమావేశాలలో ఆయన క్రీడోత్సవాల ఛైర్మన్‌గా పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఈనెల 15 నుండి 17 వరకు క్రీడలను నిర్వహిస్తారని అన్నారు. మండలంలోని 16 గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటిలకు సమాచారం అందించాలని కోరారు. పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. అథ్లెటిక్స్‌లో 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, తదితర క్రీడలు ఉంటాయనిఅన్నారు. రుక్మాపూర్ సైనిక పాఠశాలలో ఫుట్‌బాల్ క్రీడ ఉంటుందని అన్నారు. క్రీడోత్సవాల కమిటి నిర్వహణ ఛైర్మన్ ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సభ్యులుగా మండల తహసీల్దార్, అంబటి రజిత, ఎంఇఒ అంబటి వేణుకుమార్, ఎస్సై ఉపేంద్రచారి, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, పిడి కృష్ణ, కమిటి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఇంఛార్జ్ రాజగోపాల్‌రెడ్డి, మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, ఎస్సై ఉపేంద్రచారి, సూపరిండెంట్ శ్రవణ్‌కుమార్‌రావు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అరుణ్‌కుమార్, సిఆర్‌పిలు, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మౌలికవసతులు కల్పన అభివృద్ధి కోసమే మన ఊరు మన బడి

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**గంగాధర ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ మౌలిక వసతులు కోసమే మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టిందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో పాఠశాల అభివృద్ధికి 18 లక్షల రూపాయల విలువ గల సిడిసి నిధులతో ఊరు మన బడి కార్యక్రమంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కోసం పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాల వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. కిచెన్ షెడ్డు, టాయిలెట్‌లు, కాంపౌండ్‌వాల్, అదనపు తరగతి గదులు, ఫర్నిచర్, డైనింగ్ హాల్ నిర్మాణ భవనాలను మరమ్మత్తు చేసి రంగులువేయడం జరిగింది. విద్యార్థులు చదువుకుని నియోజక వర్గానికి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు, కొండగట్టు ఆంజనేయ దేవాలయం డైరెక్టర్ పుల్కం అనురాధ నర్సయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి, సాగిమహిపాల్‌రావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను స్థానిక తెలంగాణ చౌరస్తాలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలంగాణ చౌరస్తా వద్ద స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపిగా పనిచేసినప్పుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్నో అభివృద్ధి పనులు చేసి ఆదర్శంగా నిలిచారని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖఅధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పురం రాజేశం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుదిప్త సుధాకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, రుక్మాపూర్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, యువ నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, పురం చింటు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**– రుక్మాపూర్‌లో...**

కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిస్వీట్లను పంపిణి చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖఅధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పురం రాజేశం, భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునిగాల సుదిప్త సుధాకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, రుక్మాపూర్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, యువ నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, పురం చింటు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వోపా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజక వర్గ విశ్వబ్రాహ్మణ ఆఫిషియల్స్ ప్రొఫెషనల్స్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వీణాధరి పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిప్పర్తి శ్రీనివాస్ ను నియోజక వర్గప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసారు. జిల్లా ప్రతినిధులు గద్దె సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు గజ్జెల హరిహరచారి, దుంపెటపెల్లి లక్ష్మినారాయణ, గాలిపెల్లి శంకరయ్యల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పర్తిశ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో కాంగ్రెస్, బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

రామగిరి - ప్రభావార్త

రాష్ట్ర మంత్రి కెటిఆర్ గోదావరిఖని ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంగా సోమవారం రామగిరి మండలంలో కాంగ్రెస్, బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మంత్రికెటిఆర్ పర్యటనను ప్రతిపక్ష నాయకులు ఎక్కడ అడ్డుకుంటారోనని పోలీసులు వారిని అరెస్టు చేశారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, బిసిసెల్ అధ్యక్షుడు బండారి సదానందం, నాయకులు కాటం సత్యం, సిద్ధం మురళి, రాజ్‌కుమార్, లక్ష్మణ్ తదితరులు ఉండగా బిజెపి నాయకులు ముల్కుమూరి శ్రీనివాస్, పొన్నం సదానందం, శ్రీదర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మైదుపల్లి పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి చల్లా విరాళం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని మైదుపల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి సోమవారం రూ.10వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

శాలిగౌరారం 08 ప్రభాతవార్త



అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిర్మలాయినిగూడెంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. తడిసిన ధాన్యంతో రైతులు ఎదుర్కోంటున్న సమస్యలపై అక్కడే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ధాన్యాన్ని తేమశాతం లేకుండా చూసి త్వరగా తూకం వేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, పడాల రమేష్, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సంఘర్షణకు భారీగా తరలిన శ్రేణులు

కట్టంగూర్, మే 5 ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే ప్రియాంకాగాంధీ సభకు మండలం నుంచి కా ంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలకేంద్రంలో జరిగే ర్యాలీకి కా ంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున యువతను సమీకరించి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పెద్ది సుక్కయ్యగౌడ్, చెరుకు సైదులు, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామి, పట్టణ కా ంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సుధాకర్‌రెడ్డి, చింత వెంకట్‌నర్సు,జిల్లా యువజన కా ంగ్రెస్‌నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బండారు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

తిప్పర్తి, మే 08, ప్రభాతవార్త:




గత 22 రోజులుగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న విఓఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. సోమవారం ఐకెపి విఓఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గత 22 రోజులుగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు మండల సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా ప్రజలకు అందించడంలో విశేష కృషి చేస్తున్న ఐకెపి విఓఏలను పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పది లక్షల ప్రమాద భీమా సౌకర్యం అర్హత కలిగిన వారికి పదోన్నతి కల్పించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మన్నె భిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎంపిటిసి పల్లె ఎల్లయ్య, బిజెపి మండల అధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ విఓఏల పోరాటానికి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. వారి పోరాటంలో ప్రత్యక్షంగా ప్రజలను భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పోలగాని యాదమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ధనమ్మ, రైతు సంఘం మండల నాయకులు చనగోని వెంకన్న, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకురాలు రేణుక, నర్మదా గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్‌ల మండల నాయకులు పురుషరాములు, విఓఏలు మంత్రాల మంగమ్మ, కోటిరెడ్డి, వసంత, మల్లయ్య, రుమానా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యేకు వివోఏల వినతి

తిపురారం,8మే, ప్రభాతవార్త



చాలీచాలని వేతనంతో ఉద్యోగ భద్రత లేక విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు , న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి తమ సహకారం అందించాలని వివోఏల మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మీ సమస్యల పట్ల సానుకూలంగా ఉందని 2014 ముందు ఉన్న వేతనాలను ముఖ్యమంత్రి ప్రకటించిన పిఆర్సీతో పెరిగాయని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కొండల్ జ్యోతి ,పుష్పలత, శిరీష, ధనలక్ష్మి, అనిత , తదితరులు ఉన్నారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ ప్రతినిధులుగా కీలక పాత్ర పోషిస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని జెపిఎస్, ఒపిఎస్ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయం అందేలా కృషిచేస్తామని ఎమ్మెల్యే అన్నారు.సమ్మె పరిష్కారం కాదని, ప్రజా సేవలో మీరు కూడా భాగస్వాములే అని ,ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా విధులకు హాజరైతే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఉపేందర్, సతీష్‌రెడ్డి, , వరదాములు, మాతంగి ప్రసాద్, మదన్‌మోహన్, అనూష, జ్యోతి , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే చిరుమర్తి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

కట్టంగూర్, మే 8 ప్రభాతవార్త



ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేసే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని జడ్పీటిసి తరాల బలరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో మండలపార్టీ ఆధ్వర్యంలో మూడు నియోజకవర్గాల రైతులకు నీరందించే బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు కల సాకారమైన వేళ సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రాజెక్టు పూర్తికి సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి కంకణబద్ధుడై ప్రాజెక్టును పూర్తి చేసి ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.ఈసందర్భంగా సిఎం కెసిఆర్‌కు,మంత్రులకు, ఎమ్మెల్యే చిరుమర్తికి మండల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిన్నపాక పరశురాములు, మేకల రమేష్, పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీనివాస్,పులిగిల్ల వెంకన్న, జిడిపెల్లి ఉపేందర్‌రెడ్డి, రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, మునుగోటి ఉత్తరయ్య, పోగుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన జూనుత్ల ఉపసర్పంచ్ కూర శ్రీను

గుర్రంపోడ్, మే 08, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల పరిధిలోని జూనుత్ల గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ కూర శ్రీను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ నాయకత్వంలో పని చేయడానికి నేడు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మక్కపల్లి సర్పంచ్ బాల్‌రెడ్డి, సుల్తాన్ పురం సర్పంచ్ చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మండల యువ నాయకులు కంచర్ల హరీష్ రెడ్డి, బొల్లం నరసింహ, మారపాక వెంకటయ్య, వాకిటి చక్రవర్తి, సోసల్‌మీడియా మండల అధ్యక్షులు మర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు టీకాలు వేయించాలి

చిట్యాల, మే 8 ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూమిపై మొలకెత్తిన మొలక గడ్డిని జీవాలు తినడం వలన చిటిక వ్యాధి బారిన పడి జీవాలు మరణించే అవకాశాలు ఉన్నాయి. దీని నివారణ కోసం పశు వైద్యశాలల్లో ఈటి వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది. జీవాల పెంపకందారులు వెంటనే పశు వైద్య అధికారులను సంప్రదించి వ్యాక్సినేషన్ చేయించుకుని జీవాలను కాపాడుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తిపురారం,8మే, ప్రభాతవార్త :



మండలంలోని అల్వాల్‌పాడు సర్పంచ్ చెవుల రామయ్య సోదరుడి భార్య వెంకటమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో బాధిత కుటుంబాన్ని సోమవారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారి, రాయినబోయిన వెంకన్న యాదవ్, ఇంద్ల నాగరాజు, శీలం వెంకటేశ్వర్లు, చిన్న మట్టయ్య, వెంకన్న, నగేష్, వలరాజు, ఆవు శీను, తదితరులు ఉన్నారు.

## వెల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేయూత

ధర్మపురి,(ప్రభాతవార్త) :
వెల్డింగ్ పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు భవనంపై నుండి కిందపడి గాయపడిన ఒ వెల్డేర్‌కు ధర్మపురి వెల్డింగ్ అసోసియేషన్ పక్షాన రూ.12,200/- ఆర్థిక సాయం అందించారు. బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన వెల్డర్ దేషారాజుల శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం భవనంపై నుండి ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో చేయి విరగడమే



కాకుండా నడుముకి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్య సేవలు అందించారు. తదుపరి వైద్య ఖర్చులకోసం బాధితుడికి సాయం అందించారు. అలాగే నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

# కొడిమ్యాలలో తెలుగుదేశం సభ్యత్వం

కొడిమ్యాల,(ప్రభాతవార్త) :
ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని కొడిమ్యాల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సాగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగం అంజయ్య పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు నాయకత్వం అందించిన ఘనత టిడిపికి దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో మహిళా సాధికారిక ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్థానికంగా సమస్యలను పక్కకు పెట్టి సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయి రైతులు 20 రోజులు గడుస్తున్న కనీసం ఇప్పటి వరకు ఎంత పరిహారం ఇస్తారో ప్రకటనలేదని అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామోదరసత్యం, రామడుగు మండల పార్టీ అధ్యక్షులు అమీర్ శెట్టి సుధాకర్, గంగాధర మండల పార్టీ అధ్యక్షులు మల్యాపురం రాజేశం, కరుణాచారి, నర్సింగారావు, వేణు, కొక్కుల రాజేశం, దినేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో సన్న బియ్యంలో దొడ్డు బియ్యం కలిపి అమ్ముతున్న డీలర్

## డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

ముత్తారం, (ప్రభాతవార్త)
ప్రభుత్వం పేదల ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యంలో ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన డీలర్ కల్తీ పాల్పడ్డాడు. సోమవారం సాయంత్రం డీలర్ మోతే జక్కయ్య రేషన్ బియ్యాన్ని అందిస్తున్న క్రమంలో లబ్ధిదారులు అక్కడికి చేరుకొని తీసుకునే క్రమంలో సన్న బియ్యంలో దొడ్డు బియ్యం కలిపి అమ్మడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా డీలర్‌పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఫోన్ ద్వారా తెలుపగా, రేషన్ షాపుకు వారు వచ్చి బియ్యాన్ని పరిశీలించారు. సన్న బియ్యంలో దొడ్డు బియ్యం కలిపి అమ్ముతున్న డీలర్‌పై తహశీల్దార్‌కు



ఫోన్ ద్వారా వారు తెలిపారు. దీనిపై విచారణ చేపట్టి సదరు డీలర్‌పై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె.వరధన్ తెలిపినట్లు వారు చెప్పారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ చేయాలి

పెగడపల్లి , (ప్రభాతవార్త):
జూనియర్ పంచాయతీ కార్యదర్శు లు రెగ్యులరైజేషన్ చేయా లని 11 రోజు సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడి తెలిపారు. ఈ సందర్భంగా కార్యద ర్శులు మాట్లాడుతూ మా న్యాయ్ంమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శులు ప్రేమలత, శంకర్, లావణ్య, పీటర్, పద్మ, మంజుల, హేమంత్, నిఖిల్ రెడ్డి, శ్రీకాంత్, రజని, ప్రవీన్, మధు, కారాబార్లు తదితరులు ఉన్నారు.,

## చీఫ్ మినిస్టర్ కప్‌కు ఆసక్తి గల అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలి

పెగడపల్లి , (ప్రభాతవార్త):
ప్రభుత్వ ఆదేశాల ప్రకారము చీఫ్ మినిస్టర్ కప్ 2023 లో పాల్గొనే అభ్యర్థులు ఈ నెల 13 సాయంత్రం నాలుగు గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావేశం జరిగింది. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డి, ఖో-ఖో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. 15 సంవత్సరముల నుండి 36 సంవత్సరముల వరకు వయస్సు ఉన్న వారు క్రీడాలలో పాల్గొనవచ్చొన్నారు. ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో క్రీడాలు నిర్వహించుటకు సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపిడిఓ పుల్లయ్య, ఎంపిఓ మహేందర్, ఎస్ఐ కుమార స్వామి, విద్యాధికారి శ్రీనివాస్, పీఈటీలు ఉన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి, (ప్రభాతవార్త)
పెద్దపల్లిలోని 9వ వార్డులో జనరల్ ఫండ్ నిధులు 9లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వార్డు కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్ కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, ఎజలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మెనేజర్ శివ ప్రసాద్, ఏఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు రహీం, అసఫాక్, షకీల్, ముజ్జు, అనిల్, సౌకత్ తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కారించాలి

పెగడపల్లి, (ప్రభాతవార్త) :
జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం పరిషా ్కరించాలని బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సోమవారం బిజెపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెంట నరేందర్, యువమోర్చ మండల అధ్యక్షులు చింతకింది కిషోర్, నాయకులు రవీందర్ రెడ్డి , సాయికృష్ణ, సతీష్, పోరెడ్డి మల్లేష్, మన్నె రమేష్, శ్రీనివాస్, రమేష్, తిరుపతి, అనీల్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో పెసర్లు, ఎరువులు, టార్పాలిన్స్

ముత్తారం, (ప్రభాతవార్త)
ముత్తారం మండలత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పెసర్లు, యూరియా, డిఎపి, 20-20-0-13, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని పిఎసిఎస్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావాల్సిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్ట్

ముత్తారం, (ప్రభాతవార్త)



గోదావరిఖని బహిరంగ సభలో పాల్గొనేందుకు సోమవారం రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ రాగా, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోవద్దని ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొద్ద బాలాజీ, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, యూత్ నాయకులు అంబటి కుమార్ యాదవ్‌లను వారి ఇండ్లను హౌస్ అరెస్ట్ చేశారు.

## హైజెనిక్ కిట్లు, టార్పాలిన్ కవర్ల పంపిణీ

పెద్దపల్లి, (ప్రభాతవార్త)



ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాఘవాపూర్ ఇటుకబట్టీలలోని కార్మికులకు హైజెనిక్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాలతో మండలంలోని గౌరెడ్డిపేట, ముత్తారం, ధర్మాబాద్ గ్రామాల్లోని చిన్న సన్న కారు రైతులకు సొసైటీ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జిల్లా సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, ఇసి మెంబర్స్ గుంట్ల రాంచంద్రారెడ్డి, అజీజ్, తాళ్ల నరేందర్, ఆయా గ్రామాల రైతులున్నారు.

## బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి హౌస్ అరెస్ట్



పెద్దపల్లి, (ప్రభాతవార్త)
రామగుండం నియోజక వర్గంలో మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డిని పెద్దపల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వారి వెంట బిజెపి నాయకులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, వునుకొండ తిరుపతి, కందుకూరి ప్రమోద్, సంపత్ చారి, వునుకొండ భూమయ్య, మోర మనోహర్, లింగంపల్లి కరుణాకర్, మోసంపల్లి శ్రీధర్, పిట్ట భాస్కర్, బాల్తా ప్రశాంత్, జక్కుల శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, యాతం అనిల్ తదితరులున్నారు.

# నిర్మాణ పనులకు ఇసుక కొరత ఉండొద్దు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, మే 08, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వ పరంగా చేపడుతున్న నిర్మాణాలు, ప్రాజెక్ట్‌లకు అవసరమైన ఇసుకకు కొరత లేకుండ చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. వేములవాడ చెక్‌డ్యాం ముంపు ప్రాంతం నుంచి స్థానిక అవసరాల కోసం ఎలాంటి యంత్రాలు వాడకుండ ఇసుక తీసేందుకు జిల్లా కలెక్టర్ అద్యక్షతన గల జిల్లా స్థాయి సమావేశం అనుమతించింది. అలాగే సముద్రాలింగాపూర్, మల్లుపేట మద్యగల లోతు వాగుపై వేసిన ఇసుక మేటల వల్ల బ్రిడ్జికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉండడం, పంట పొలాలు ముంపుకు గురవుతున్న దృష్ట్యా ఇసుక మేటలను తొలగించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత వలన నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లు, ప్రభుత్వ పరమైన నిర్మాణాలు ఆలస్యం కావద్దన్నారు. ఎక్కడైనా ఇసుక సరపరాలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్‌డిఓలు ఆ విషయంపై సమీక్షించి ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖిమ్యానాయక్, ఆర్‌డిఓలు టి శ్రీనివాసరావు, పవన్ కుమార్, గనుల శాఖ ఎడి సైదులు, జిల్లా భూగర్బజల అధికారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాయంత్రం 5 గంటలలోగా విధుల్లో చేరాలి

**- జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డ్యూటీలో చేరడంలో విఫలమైతే వారి సర్వీస్ రద్దు చేయడం జరుగుతుంది**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సల్తానియా మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ అగ్రిమెంట్ బాండ్‌ను ఉల్లంఘిస్తూ యూనియన్ ఏర్పడి, తమ సర్వీస్ రెగ్యులరైజేషన్ డిమాండ్‌తో 2023 ఏప్రిల్ 28 నుండి సమ్మెకు దిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరూ ఏ సేవా సంఘం, సంస్థ, సంఘంలో చేరాను అని అగ్రిమెంట్ బాండ్ మీద సంతకం చేసి ఇచ్చినారని, అలాగే జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా రెగ్యులర్ ప్రాతిపాదికన నియమించబడడానికి నాకు ఎలాంటి దావా లేదా హక్కు ఉండదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాసి ఇచ్చారన్నారు. ఏ కాంట్రాక్టు ఉద్యోగి యొక్క సర్వీస్ రెగ్యులరైజేషన్ అందరికీ కాదు, కానీ ప్రభుత్వం నియమించిన కమిటీ ద్వారా వారి పనితీరు అంచనా, మూల్యాంకనాకి లోబడి ఉంటుంది. పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించిన వారిని మాత్రమే క్రమబద్ధీకరించవచ్చు. ఈ వాస్తవాలు మీ అందరికీ తెలిసినప్పటికీ, మీరందరూ ఒక యూనియన్‌గా ఏర్పడి 28 ఏప్రిల్ 2023 నుండి చట్టవిరుద్ధంగా సమ్మె చేశారు. అయితే చివరి అవకాశంగా మీరందరూ మంగళవారం సాయంత్రం 5 గంటలలోపు వీధుల్లో చేరాలని ఆయన తెలిపారు. ఒకవేళ సాయంత్రం 5 గంటలలోపు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డ్యూటీలో చేరడంలో విఫలమైతే, వారి సేవలు రద్దు చేయబడతాయని ఆయన తెలిపారు.

# ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకే ట్రాఫిక్ సిగ్నల్స్

**- ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**
**- జిల్లా కేంద్రంలో ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం**

**సిరిసిల్ల బ్యూరో, మే 08, ప్రభాతవార్త:** రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాల నివారణకే ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను రాష్ట్ర పవర్ లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్యలతో కలిసి ఎస్పీ అఖిల్ మహజన్ ప్రారంబించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంగా ఏర్పడిన నాటి నుంచి వాహనాల రాకపోకలు పెరిగిపోయాయని రద్దీ కారణంగా జరుగుతున్న ప్రమాదాలన దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖకు ప్రతిపాదించగా నేతన్న విగ్రహం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌తో ప్రమాదాలను నియంత్రిచవచ్చని ట్రాఫిక్ రెగ్యులైజేషన్, ట్రాఫిక్ మేనేజేట్మంట్‌కు ఉపయోగపడుతుందన్నారు. ఒక సిగ్నల్స్ ఏర్పాటు వలన పది మంది ట్రాఫిక్ కానిస్టేబుల్ల విధులతో సమానంగా ఉంటుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు వలన ప్రమాదాల నివారణ, అధిక వేగంగా వెళ్ళేవారిని నియంత్రించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాదారులు, పాదచారులకు ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించడం మూలంగా ప్రాణాలు కాపాడుకోవచ్చని ప్రమాదాలు చెప్పి రావని మన మీద మన కుటుంబం ఆదారపడి ఉంటుందని ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ దరించాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు పోలీస్ శాఖ వారి ప్రతిపాదనలు ఇవ్వగానే నేతన్న విగ్రహం వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సిగ్నల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ విశ్వ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహాసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ , పట్టణ సిఐ అనిల్ కుమార్, లీడ్ స్పేస్ కంపనీ అదికారి మురళి, ట్రాఫిక్ ఎస్ఐ రాజు పాల్గొన్నారు.






# సర్పంచులకు బిల్లులు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి పత్రం



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ... ఓదెల మండల సర్పంచులతో పాటు వివిధ మండలాల నుండి వచ్చిన సర్పంచులు పాల్గొన్నారని, సర్పంచులుగా ఎన్నికైనా తర్వాత గ్రామాలు అభివృద్ధి లో ముందుండాలనే ఉద్దేశ్యంతో 30 నుండి 60 లక్షల వరకు అప్పులు తీసుకొస్తే గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మేము చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెంటనే బిల్లులు చెల్లించడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని, వెంటనే బిల్లులు చెల్లించాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.




## ఇథనాల్ ప్రాజెక్టు ఏర్పాటుతో

# ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి

**- అనేక మందికి ఉద్యోగ అవకాశాలు**
**- ప్రాజెక్టు పూర్తయితే అడ్లూరి రాజకీయం సమాప్తం**
**- ప్రాజెక్టుతో నష్టముంటే ఎక్కడైనా చర్చకు రెడీ**
**- ఆధారాలతో రావాలని సవాల్ - డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** ఇథనాల్ ప్రాజెక్టుతో ఎలాంటి నష్టం లేదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ లబ్దికోసం ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఇథనాల్ ప్రాజెక్టుతో నష్టముంటే ఆధారాలతో రావాలని ఎక్కడైనా చర్చకు సిద్దమని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించని ఇథనాల్ ప్యాక్టరీ పూర్తి బయో ఇథనాల్ ప్రాజెక్టు అని అన్నారు. కోటి మంది రైతుల భాగస్వామ్యంతో నడిచే క్రిబ్‌కో కంపెనీలో పదివేల సహకార సంఘాలు కలుపుకొని పనిచేస్తుందని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇథనాల్ ప్రాజెక్టు ఏర్పాటుతో రైతులకు మేలే తప్పా ఎటువంటి నష్టం లేదని కానీ ప్రతిపక్ష పార్టీల నేతలు లేనిపోనివి చెప్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇథనాల్ ప్రాజెక్టు తేవడంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషి వెలకట్టలేనిదని శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్‌ల ఫోరం అధ్యక్షులు రాజసుమన్‌రావు మాట్లాడుతూ తెలిసి తెలియకుండా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే నవ్వొస్తుందన్నారు .అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తన చిల్లర రాజకీయాలు తెరలేపాడని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి కూడా రాజకీయ లబ్దికోసం అసత్య ప్రచారాలకు తెరలేపాడన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో నీరు, వాయు కలుషితమైన రోగాలు వస్తాయని, ప్రజలకు లేనిపోనివి చెప్పి రెచ్చగొట్టడం సరికాదని, ప్రాజెక్టులు రావాలని కోరుకోవాల్సిన ప్రతిపక్షాలు వేరే చోటకు తరలించాలని జీవన్‌రెడ్డి మాట్లాడడం తగదన్నారు. పాశీగాంలో పరిశ్రమ పెడితే పూర్తిగా ఎస్సీలకు ఎంతో లాభం చేకూరుతుందని భావించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ పూర్తి ప్రభుత్వ భూమిలో గుట్టలలో ప్రాజెక్టు నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేశారన్నారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్‌లు మహిపాల్‌రెడ్డి, సొల్ల నరేష్, గందే వెంకట మాధవరావు, మంత్రి వేణు, ఏనుగు మల్లారెడ్డితోపాటు బోయినపల్లి మధుసూధన్‌రావు ఉన్నారు.







